
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 18, అక్టోబర్ 2024 | 16 పేజీలు

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట : మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకొని నేటితరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# కుల గణనకు కసరత్తు

- విడుదల కాని మార్గదర్శకాలు
- సిబ్బంది వివరాల సేకరణ
- 60 రోజుల్లో కుల గణన పూర్తి చేసేందుకు చర్యలు
- 24 నుంచి బహిరంగ విచారణ
- ఓటర్ జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే
- అన్ని వర్గాల కుటుంబాల వివరాల సేకరణ

ప్రభాతవార్త, సూర్యాపేట : బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు ఐక్యంగా ఉద్యమించి కుల గణన విషయంలో విజయం సాధించారు. ప్రభుత్వము ఇచ్చిన హామీ నిలుపుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వము కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈక్రమంలో మార్గదర్శకాలు రూపొందించే పనిలో ప్రభుత్వము నిమగ్నమైంది. రెండు మూడు రోజుల్లో కుల గణనకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



2లో..

# తొలగని సందిగ్ధత



2లో..

## చర్చల దశలోనే మిల్లర్ల సమస్యలు

## అందిన కాడికి దోచుకుంటున్న మధ్య దళారీలు

భువనగిరి, ప్రభాతవార్త : వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లల్లో సందిగ్ధత తొలగిపోకపోవడంతో కొంత స్థబ్దతత నెలకొంది. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతున్న తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సుముఖత వ్యక్తం చేయడం లేదు.

## రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా

# బొట్టుగూడ పాఠశాల నిర్మాణం

5లో...



- పూర్తిస్థాయి డిజిటల్ తరగతులతో పాటు, ఏసీ సౌకర్యం
- ప్రత్యేక తరగతులు స్పోకెన్ ఇంగ్లీష్ సౌకర్యాలు
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి

నల్లగొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాలను రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు లేనివిధంగా తీర్చి దిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

## పలుగురాయి కంపెనీతో

# ప్రాణాలకు ముప్పు

చింతపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

- దుమ్మూ ధూళి వ్యాపించి ప్రజల ఇక్కట్లు
- పలుగురాయి దువ్వతో అంతుచిక్కని రోగాలు
- ప్రజలు, మూగ జీవాల ఆరోగ్యాలతో చలగాటం
- కాలుష్య నివారణకు కనిపించని చర్యలు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

చింతపల్లి మండల పరిధిలోని చాకలిశేరిపల్లి గ్రామ శివారులోని పిఎస్‌వి పలుగురాయి కంపెనీ ఈ ప్రాంత ప్రజలకు,పశువులకు ,పంటలకు ప్రాణాంతకంగా మారిందని ఈ కంపెనీ కోసం రాకపోకలు సాగించే వాహనాల వల్ల వచ్చే దుమ్ము ధూళితోపాటు కంపెనీ నుండి సన్నని పలుగురాయి దువ్వ వెలువడి గ్రామ ప్రజలు ,మూగ జీవాలు అంతుచిక్కని రోగాలబారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



2లో..

# కుల గణనకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికారులు కులగననకు కసరత్తు ప్రారంభించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వము మార్గదర్శకాలు విడుదల చేయగానే 60 రోజుల్లో పూర్తి చేసేందకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. కుల గణనకు ఎన్యుమరేటర్లు అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు ఎన్యుమరేటర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. బీసీ జనాభా ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఇతర వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు వీలుగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అంతేకాకుండా సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి తదితర విషయాలను కూడా అంచనా వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. మేరకు ఎంతమంది సిబ్బంది అవసరము జిల్లా స్థాయిలో అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 2011 తర్వాత బీసీ జనాభా పెరిగింది. ఓసిలతో పోలిస్తే బీసీ జనాభా అధికంగా ఉందది. కుల గణన చేయడం ద్వారా పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు కుల గణన ప్రామాణికం కానుంది. ఇది ఇలా ఉండగా 2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కించారు. బీసీల లెక్కలను తేల్చలేదు. దశాబ్ధ కాలంగా బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందది. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. మార్గదర్శకాలు ప్రభుత్వము విడుదల చేయగానే ఎన్యుమరేటర్లు నియమించి ఇంటింటి సర్వే ప్రారంభించనున్నారు. అన్ని వర్గాల కుటుంబాల వివరాలు సేకరించనున్నట్లు బీసీ కమిషన్ స్పష్టం చేసింది. గడువులోగా సర్వే పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు బీసీ కమిషన్ కూడా కార్యాచరణను రూపొందిస్తుంది. ఈ సర్వేలో బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టి అన్ని వర్గాల కుటుంబాల వివరాలను సేకరించేందుకు బీసీ కమిషన్ సిద్ధమవుతుంది. జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్ల పెంపు పలుకులాల గ్రూపుల్లో మార్పులు తదితర అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర సిఫారసులతో నివేదికలు అందించేందుకు బీసీ కమిషన్ చర్యలు తీసుకుంటుంది. సర్వే నిమిత్తం ప్రభుత్వము 150 కోట్లు కేటాయించింది. ఓటరు జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ కార్యాచరణను సిద్ధం చేస్తుంది. సర్వే నిమిత్తం అవసరమైన యంత్రాంగం బీసీ కమిషన్‌వద్ద లేకపోవడంతో ప్రణాళిక శాఖను నోడల్ విభాగంగా పేర్కొంది. ప్రభుత్వము ఆదేశాలతో ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10,000 మంది సూపర్వైజర్లు అవసరమని అంచనా వేశారు. ఒక్కొక్కరు రోజు కనీసం 15 నుండి 20 కుటుంబాల సర్వే చేస్తారని బిసి కమిషన్ పేర్కొంది. ప్రస్తుతము 54 రకాల వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. యాప్ల ఆన్‌లైన్లలో వివరాలు తీసుకోవాలని భావించిన సమగ్ర సర్వే చేసేందుకు కాగిత రూపంలో ఫారాన్ని ఎంపిక చేశారు. న్యాయ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను నమోదు చేశాక కుటుంబ సభ్యుల సంతకాలను తీసుకుంటారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే వివరాలన్నీ సర్వే పోర్టల్లో నమోదు చేస్తారు ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. కొన్ని కులాల గ్రూపులు మార్చాలని డిమాండ్ చేస్తుండడంతో బీసీ కమిషన్ పరిశీలిస్తుంది. సమగ్ర కుటుంబ సర్వేతో వాస్తవాలు స్పష్టమవుతాయి. సంచార జాతుల కుటుంబాలకు సంబంధించి సర్వే విషయంలో కూడా బీసీ కమిషన్ ఆలోచన చేస్తుంది. ఈ నెల 24న పూర్వ 10 జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టి అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకునేందుకు కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషన్‌కూడా జారీ చేయనుంది. బహిరంగ విచారణ అనంతరం సర్వేను ప్రారంభించి గడువులోగా ప్రభుత్వానికి బీసీ కమిషన్ నివేదిక ఇవ్వనుంది. ఏది ఏమైనా పనికి బీసీ కుల గణనతో గ్రామ పంచాయితీ ఎన్నికలు 2025 జనవరిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు కుల గణన సర్వే కొన సాగనున్నందున ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. వాల్మీకి రచించిన రామాయణంలో మనిషి నడవడి, మంచి చెడుల గురించి ఆనాడే తెలియజేసిన వాల్మీకి అందరికీ స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో నేటి తరం ముందుకు వెళ్లాలని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరిగేటప్పుడు వారి యొక్క జీవిత చరిత్రలను అందరికీ తెలిసే విధంగా కరపత్రాలు ముద్రించి అందరికి ఇవ్వాలని ముందురోజు అన్ని పత్రికలలో వారి చరిత్ర వచ్చినట్లయితే ఆ స్ఫూర్తితో యువత ముందుకు వెళతారని కలెక్టర్ తెలిపారు. ఆనాడు మహనీయులు చేసిన పోరాటాల వల్లనే మనం ఇప్పుడు ఆ ఫలితాలు అనుభవిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డిఆర్‌డిఓ అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నరసింహా, దాసరి వెంకన్న యాదవ్, కీర్తి వెంకటేశ్వర్లు, బైరు వెంకటకృష్ణ, జక్కుల రామచంద్ర యాదవ్, తన్నీరు. వాసుదేవ్, సంఘ నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగని సందిగ్ధత

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో అదికారులు నిమగ్నమైనప్పటికి నేటికి యాదాద్రి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడంతో అంది వచ్చిన అవకాశాలను మద్య దళారీ వ్యాపారులు అందిన కాడికి అన్నదాతలకు శఠగోపం పెడుతున్నారు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు, వలిగొండ, మోటకొండూర్, తదితర మండలాల కేంద్రాలలో వే బ్రిడ్జి కేంద్రాలకు సమీపంలోనే ధాన్యం తూకాల కేంద్రాల అడ్డాగా మార్చుకుని ఒకవైపు తూకంలో మరో వైపు మద్దత కల్పించడంలో శఠగోపం పెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్ముకోవాల్సి న దుస్థితి నెలకొన్నది. ఆత్మకూరు(ఎం) మండలంలో భువనగిరి నుంచి మోత్కూరు వెళ్ళే రహదారికి సమీపంలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి భారీ ఎత్తున ధాన్యాన్ని తూకాలు చేస్తున్నారు. ఇదే పరిస్థితి మోటకొండూరు మండలంలో నెలకొంది. మోత్కూరు మార్కెట్ యార్డ్‌లో సైతం తూకాలను ప్రారంభించకపోతుండడంతో గుండాల, మోత్కూరు, మండలంలోని రైతులు మధ్య దళారీల వ్యాపారులకే అమ్ముకుంటున్నారు. ఇదిలా ఉండగా ... క్వింటా ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 58 శాతం బియ్యం, 9 శాతం నూకలు వస్తున్నాయని, తమ సమస్యను పరిష్కరించే వరకు తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునే ప్రసక్తే లేదంటూ రైస్ మిల్లర్ల ప్రతినిధులు నేరుగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం జిల్లాలో 369 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడంతో పాటు అందులో 322 కేంద్రాలు దొడ్డురకం, 47 కొనుగోలు కేంద్రాలు సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కసరత్తు చేశారు. ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు నిరాకరిస్తుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,49,359 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకునే గోదాముల సామర్థ్యం ఉన్నప్పటికి ప్రస్తుతం 6,51,685 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉన్నట్లు, కేవలం రూ.2,97,674 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి చేసుకోవడానికి ఖాళీగా ఉన్నట్లు అధికారులు ఒక అంచనాకు వచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 6.16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు రాగలిగారు. జిల్లా పరిధిలో 13 గోధాములు ఉండగా ... వాటి పరిధిలో 15వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి చేసుకునే అవకాశాలు ఉన్నట్లు జిల్లా అధికారులు ప్రభుత్వ అధికార యంత్రాంగానికి నివేదికలను పంపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అర్ధకు పావుశేరు మధ్య దళారీ వ్యాపారులకు అమ్మి నష్టపోకుండా సకాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి న కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



# పలుగురాయి కంపెనీతో ప్రాణాలకు ముప్పు

మొదటి పేజీ తరువాయి...

అంతే కాకుండా ఈ కంపెనీకి రాకపోకలు సాగించే వాహనాలతో ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు సైతం కోల్పోయారని ,అయినా ఎవరికీపట్టక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని వాపోతున్నారు.ఈ కంపెనీ యాజమాన్యం మండల పరిధిలోని క్యారీలలో పలుగురాళ్లను టిప్పర్ల సహాయంతో సామర్థ్యానికి మించి తరలిస్తుండటంతో రహదారులు పూర్తిగా దెబ్బ తిన్నాయని కంపెనీ నుండి వచ్చే డస్ట్ కళ్లలో పడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,కంకర క్వారీలు, మిల్లుల నిర్వహణకు సంబందించిన నిబంధనల అమలును పరిశ్రమ ,గనుల విద్యుత్‌శాఖ , కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షించాల్సి ఉన్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అంటున్నారు. ఇదే అదునుగా కంపెనీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా పగుళ్లరాయి కంపెనీని నడిపిస్తున్నారని పలుగురాయి దువ్వతో మనుషుల , పశువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని , పంటలు కూడా నష్టపోతున్నామని ,దువ్వ పడిన ఆకులు,పొలాలను తిని పశువులు మృతి చెందుతున్నాయని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు పలుగురాయి దుమ్ముతో పంట నష్టం వాటిల్లుతుందని కంపెనీ నిర్వాహకులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లుగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని ఆగ్రహం వ్యకనతం చేస్తున్నారు.గతంలో కూడా ఈ కంపెనీ దుమ్ముఉన్న గడ్డిని తిని పశువులు మృతి చెందాయని గుర్తు చేస్తున్నారు. కంకర క్వారీ మిల్లులతో పర్యావరణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యానికి నష్టం జరుగుతోందంటూ గతంలో జిల్లా అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడంలేదని తమ జీవనం దుర్భరంగా మాదిందని పరిసర గ్రామాల ప్రజలు ,వాహనదారులు ,పశువులు ,పంటలు,చెరువులు,కుంటలు కాలుష్యంబారిన పడి నిత్యం పరేషాన్‌లో ఉన్నామని అంటున్నారు.ఒకవైపు ప్రాణాలు పోతూ ,పంటలు పండక,పండినా మంచి దిగుబడులు రావడంలేదు.ఈ ప్రాంతంలో ఎక్కువగా పత్తిపంటను సాగు చేస్తారు. పత్తి కాయ పగిలే దశకు చేరుకునే సమయంలో పలుగుమిల్లుకు సంబందించిన దువ్వ కాయలపై పడటంతో పత్తి పూర్తిగా మసకబారి దుమ్ము పేరుకుపోతుంది.దీనివల్ల కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా ఇక్కట్లు పడుతున్నారు.ఇదే అదనుగా భావించి కొందరు దళారులు సదరు రైతుల పత్తని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసగిస్తున్నట్లు తెలుస్తోంది.కబట్టి ఇందుకు పూర్తిగా కారకులైన సదరు మిల్లు యాజమ్యాం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.లేదా తాము పండించిన పత్తిని ప్రభుత్వం మద్దతు ధరకు పలుగుమిల్లు యాజమాన్యమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.లేదా ప్రభుత్వం చొరవ తీసుకొని ఫ్యాక్టరీ నిబంధనలను అనుసరించి సదరు మిల్లుపై చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు. చివరికి గీత వృత్తిని నమ్ముకున్నవారికి కూడా ఈ పరిశ్రమ ఆటంకంగా మారిందని ,తాము ప్రాణాలను సైతం పణంగా



పెట్టుకుని తాటిచెట్టు ఎక్కుతుండగా, పలుగురాయి దుమ్ము కల్లులో కలిసిపోయి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని తద్వారా తమ కల్లు విక్రయాలు తగ్గుముఖం పట్టాయని దాంతో ఉపాధి లేకుండా పోతుందని గీత కార్మికులు లబోదిబోమంటున్నారు.తాము చెట్టు ఎక్కి దిగే సమయంలో రాయిదువ్వ కళ్లలో పడి కిందపడే ప్రమాదంకూడా లేకపోలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రజలు,మూగ జీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పలుగురాయి కంపెనీపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని, దుమ్మ ధూళినుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

### ప్రాణాలు పోతున్నాయి,పంటల సారం తగ్గుతోంది

**పఠాన్ షరీఫ్‌ఖాన్, స్థానిక రైతు**



కంకరతో వచ్చే దుమ్ము ధూళితో నిత్యం నరకం అనుభవిస్తున్నాం.రాతి దుమ్ము పడటంవల్ల పొలాల్లో తిండికూడా తినలేకపోతున్నాం.రాతిపొడి కారనంగా పంటులు దిగుబడి తగ్గతోంది.దుమ్మ ధూళివలన ఊపిరితిత్తి రోగాలు వస్తున్నాయి.ఇక్కడ బతకడం కష్టంగా మారింది. మేము పూర్తిగా దెబ్బతిన్నాక అధికారులు మేలుకుంటారా..లేక అప్పటికీ మీనమేషాలు లెక్కిస్తారా చూడాలిమరి.

**చినుకుంట్ల భాషగౌడ్**



ప్రాణాలు సైతం పణంగా పెట్టుకుని తాటిచెట్లు ఎక్కుతుండగా, పలుగురాయి దుమ్ము కల్లులో చేనరి తమకు ఉపాధిలేకుండా పోతుంది.గ్రామాల ప్రజలు ,వాహనదారులు,పశువులు,పంటలు,చెరువులు,కుంటలు కాలుష్యం బారినపడి నిత్యం పరేషాన్‌తో జీవిస్తున్నాము.పలుగురాయి దువ్వతో మనుషుల,పశువుల ప్రాణాకుల ముప్పు వాటిల్లుతుందీ,పంటలు కూడా నష్టపోతున్నాం.దువ్వ పడిన ఆకులు,పొలాలను తిని పశువులు మృతి చెందుతున్నాయి.కలెక్టర్‌గారు.స్పందించి మాకు న్యాయం చేయాలి.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా





బాపట్లలు ముంబై గుజరాత్

రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

504.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, రెండు లారీలు స్వాధీనం

రూ. 18 లక్షల విలువ

**నల్లగొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** పిడిఎస్ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేసి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ గురువారం జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు. జిల్లాలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం దృశ్య రాష్ట్ర ప్రభుత్వం పేదలు అందిస్తున్న పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టించకుండా అంతరాష్ట్ర సరిహద్దు వద్ద 24 గంటలు నిగా ఉంటుందని పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణా సమాచారం మేరకు పౌర సరఫరాల అధికారులతో కలిసి వాడపల్లి గ్రామ శివారులో ఆర్టిఏ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బుధవారం ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు కెపి 56 2700 నెంబర్ గల లారీలో 245.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, జిజె 25 యు 2727 గల వాహనంలో బాపట్ల నుండి గుజరాత్ తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పౌరసరఫరాల అధికారుల సమక్షంలో స్వాధీన పరుచుకొని డ్రైవర్ భీమయ్యను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగిందన్నారు. మొత్తం వీటి విలువ 18 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. అక్రమ రవాణాకు పాల్పడిన నిందుతుల్లో చీమకుర్తి సుధాకర్ బాపట్ల వాసి వ్యాపారి, సయ్యద్ సలావుద్దిన్ లారీ డ్రైవర్ కర్ణాటక వాసి, అశోక్ గుంటూరు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరిలో చీమకుర్తి సుధాకర్ వ్యాపారి గత కొన్ని సంవత్సరాలుగా బాపట్లను కేంద్రంగా చేసుకొని తన సొంత శ్రీలక్ష్మి వెంకటేశ్వర అయ్యప్ప ట్రేడర్స్‌లో రైతుల నుండి సేకరించిన వడ్ల ధాన్యంతో పాటు, పిడిఎస్ బియ్యాన్ని గుంటూరు బాపట్ల నరసరావుపేటలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తన యొక్క మిల్లులో వాటిని సన్న బియ్యంగా పాలిష్ చేసి అట్టి బియ్యాన్ని 25 కేజీలు, 30 కేజీల ప్లాస్టిక్ సూపర్ బ్యాగుల్లో పార్సిల్ చేసి వాటికి సంబంధించిన నకిలీ బిల్లుల పత్రాలు సృష్టించి అనుమానం రాకుండా తనకు తెలిసిన అశోక్ గుంటూరు జిల్లాకు చెందిన ఏజెంట్ ద్వారా నెలకు 10, 12 లారీల లోడ్లను ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్‌లకు అక్రమ రవాణా చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన సయ్యద్ సల్లావుద్దీన్ తన యొక్క సొంత లారీతో అశోక్ సుధాకర్‌ల ద్వారా తెలంగాణ మీదుగా ముంబైకి తరలిస్తున్నారని పేర్కొన్నారు. వీరందరికిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగింది చెప్పారు. ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగుడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగుడ రూరల్ సీఐ కె. వీరబాబు, వాడపల్లి ఎస్సై సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# మిర్యాలగూడలో నకిలీ క్రిమిసంహారక మందుల పట్టివేత

-నకిలీ మందులు అమ్ముతున్న షాపులు సీజ్

చర్యలు చేపట్టాలంటూ పోలీసులకు ఫిర్యాదు

-తనిఖీలు చేపట్టిన జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్

**మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త** పేరుగావించిన కంపెనీల పేరు వినియోగిస్తూ నకిలీ పురుగు మందులు తయారు చేసి రైతులను మోసం చేస్తున్న మిర్యాలగూడ పట్టణంలోని యేచూరి శ్రీనివాస్‌కు చెందిన ఫర్టి లైజర్స్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపై జిల్లా వ్యవసాయశాఖ అధికారి జి.శ్రావణ్‌కుమార్,సిజెంటా కంపెనీ ప్రతినిధులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 52,900 విలువైన పురుగు మందులను గుర్తించారు. ఈ విషయమై షాప్‌యాజమానిని ప్రశ్నించగా తన మధ్యవర్తులు రాజశేఖర్‌రెడ్డి ద్వారా రమేష్‌బాబు అనే డీలర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. సదరు రమేష్‌ను ప్రశ్నించగా మరో డీలర్ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వహిస్తున్న సజ్జల రాజిరెడ్డి పేరు చెప్పాడని,అతని ప్రశ్నించడంతో గుంటూరుకు చెందిన ధనావత్ రమేష్ అనే మధ్యవర్తి ద్వారా సరుకు సప్లయ్ అవుతుందని తెలపడంతో ఈ అక్రమ తంతుపై పూర్తిస్థాయివిచారణ జరపాలంటూ మిర్యాలగూడ మండల



వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్నదుకాణ లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి శ్రవన్‌కుమార్ తెలిపారు. ఎవరైనా నకిలీ పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించినట్లయితేషాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుమంటాని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ ఏడిఏ దేవ్‌సింగ్‌లున్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 17:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పల్‌రెడ్డి పౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. గురువారం అనుముల ప్రాథమిక పాఠశాలలోని 4వ తరగతి విద్యార్థులకు గురుకులకు అవసరమైన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా



మాట్లాడుతూ విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదే విదంగా పౌండేషన్ అధ్వర్యంలో విద్యార్థులకు పలు సహాయ సహకారాలు అంద జేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై యువకుడు అత్మహత్య

మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలో యువకుడు అత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ పవన్‌రెడ్డితెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం అల్వాలపాడ్ గ్రామానికి చెందిన చిర్ర మల్లయ్య-కృష్ణవేణిల ద్వితీయ కుమారుడైన చిర్రశ్రావణ్‌కుమార్(16) రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ మీద రైలు ఢీకొని మృతి



చెందాడు. మృతుడు హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కళాశాలలోఇంటర్ విద్యనభ్యసిస్తున్నాడు.పండుగ సెలవుల కోసం వచ్చి బుధవారం హైదరాబాద్‌కు వెళ్లేందుకు అతని తల్లిదండ్రులు మిర్యాలగూడ బస్టాండ్‌లో దింపి వెళ్లారు. కాగా మరుసటిరోజు రైలు పట్టాలపై శవమై కన్పించడంతో అతని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలంలో ఒక అమ్మాయి పేరుతో పాటుతన పేరు రాసిన చీటిని గుర్తించినట్లు పేర్కొన్నారు. మృతుని అత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

మర్రిగూడ,17అక్టోబర్,ప్రభాతవార్త:



సరంపేట చౌరస్తా సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ముగ్గురికి తీవ్రగాలు అయ్యాయి.క్షతగాత్రులను మర్రిగూడ మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు.వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సారంపేట చౌరస్తా సమీపంలో అంతంపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వస్తుండగా, వేగంగా వస్తున్న ట్రాక్టర్ వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీ కొట్టటినట్లు , దీంతో గ్రామానికి చెందిన చొప్పరి సైదులు, నేలపట్ల ముత్తమ్మ,చొప్పరి సంతోష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.రక్తస్రావంతో ఉన్న క్షతగాత్రులను స్థానికులు వెంటనే ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.కాగా సైదులుకు మోకాళ్ళ విరిగి పోయాయని, పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఇరువురిని హైద్రాబాద్‌లోని హాస్పిటల్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైనవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మేజర్ కాలువలో పడి వ్యక్తి మృతి

త్రిపురారం,17అక్టోబర్,ప్రభాతవార్త:



మానసిక స్థితి బాగాలేని ఒక వ్యక్తి ముదిమాణిక్యం మేజర్ కాలువలో పడి మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణంలోని సాయిగణేష్ నగర్‌కు చెందిన కన్నికంటి గోపికిషోర్(57) అనే వ్యక్తి గత 4 సంవత్సరాలుగా మానసిక స్థితి బాగాలేకపోవడంతో అతనికి ఖమ్మంలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో చికిత్స అందిస్తున్నారని, చికిత్స పొందుతున్న క్రమంలో మంచిగా ఉండి,మరి కొంత కాలం పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఇంట్లోనుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లేవాడని, ఇదే క్రమంలో ఈ నెల 12వ తేదీన ఇంటినుండి బయలు దేరిన మృతుడు గురువారం ఉదయం మండలంలోని నీలాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల గంటారావు క్యాంపుకు వెళ్లే దారిలోగల ఎన్ఎస్పీ ముదిమాణిక్యం మేజర్ కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య,ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.కుమారుడు హరిదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## 32 క్వింటాల పిడిఎఫ్ బియ్యం పట్టివేత

మునగాల ప్రభాతవార్త:





32 క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీన్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బారఖతు గూడెంలో నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు చెప్పారు. ఎస్సీ కాలనీకి చెందిన జిల్లా పల్లి శ్రీను ప్రభుత్వం పేద ప్రజల అందిస్తున్నటువంటి బియ్యాన్ని ఇంట్లో అక్రమ నిల్వ ఉంచినట్లు చెప్పారు. 50 మూటలు, 20 క్వింటాలు బియ్యం, ఆయనతోపాటు కత్తి వీరయ్య 30 మూటలు 12 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపరచుకొని ఇరువురిని ఆధీనంలో తీసుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## రోడ్డు నిర్మించాలని రైతుల డిమాండ్

*నడిగూడెం,అక్టోబర్17, ప్రభాతవార్త :*

మండలంలోని కొమరకొండ మేజర్ కాలువ పూడిక తీసి బురదమట్టిని రోడ్డుపై వేయడంతో పొలాలకు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గురువారం రైతులు నిరసన తెలిపారు. రామాపురం నుంచి కృష్ణవరం వరకు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. బురదమట్టిలో వెళ్ళలేక 8 కిలోమీటర్ల దూరం చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో వరి కోతలు ప్రారంభం కానున్నందున ట్రాక్టర్లు, కోత మిషన్లు, వ్యవసాయ యంత్రాలు, ప్రయాణించే అవకాశం ఉండడంతో ఇబ్బందులు కలుగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, పీఎంఎఫ్టీ నుంచి రూ.4లక్షలు మంజూరు చేయించారని అన్నారు. బురదమట్టిని తొలగించి పనులు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసరెడ్డి, పిచ్చిరెడ్డి, సైదయ్య, సూర్యనారాయణరెడ్డి, రామ్‌రెడ్డి, శ్రీను, గుట్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన క్షేత్రస్థాయి అధికారులు

*చిలుకూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :*



మండలంలోని బెతవోలు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు డిఎవో శ్రీదర్‌రెడ్డి మరియుకృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు గురువారం వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతంవరి పంట గింజ పాలు పోసుకుని గింజ గట్టిపడే దశలో ఉందని గత కొద్ది రోసులుగా కురి ్చన వర్షాలకు చీడ పీడలు ఆశించడం జరుగు తుందన్నారు. వరి పంటలో సుడిదోమ, కాటుక తెగుళు, ఎండు ఆకు తెగులు గమనించడం జరిగిందన్నారు. నివారణకు ఎకరానికివేప నూనే ఒక లీటరు పైమెట్రోజైన్ 120 గ్రా,200 లీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సాహయసంచకులు ఎలయ్య, వ్యవసాయ అధికారి శ్రీదర్, విస్తరణాధికారి శంశ్రేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

*పెద్దవూర, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



మండలంలోని పాల్తీతండా గ్రామపంచాయతీ తంగెళ్ల తండా చిన్ననాటి మిత్రుడు దేగవత్ రవీందర్ నాయక్ - క్రాంతి కుమార్తె (నిలవతి, బాలాజీ) నూతన వధువరూలను ఆశ్వీరదించి 50కెజీల బియ ్యం ఆర్థిక సాయం మండలంలోని గ్రామ యువ నాయకులు పాల్తీ శంకర్ కుటుంబానికి అందజేయడం జరిగింది. వారితో పాటు గ్రామఫీల్డ్ అసిస్టెంట్ పాల్తీ హరిలాల్ నాయక్, దేగవత్ జగన్ నాయక్, పాల్తీ రవినాయక్, పాల్తీ ధన్‌సింగ్ నాయక్, దేగావత్ రఘునాయక్, దేగావత్ కృష్ణనాయక్, బానావత్ కేశవులు నాయక్, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పారిశుధ్యపు సమస్యలు పరిష్కరించాలి



**పెద్దవూర, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుధ్యపు సమస్యలు అనేవి లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం పోతునూరు గ్రా మ ప ం చా య ి తీ ని సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించడం జరిగింది. యుపీఎస్‌లో మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ రికార్ ్డ ్స, హెల్త్ సబ్ సెంటర్, వైకుంతదామం సెగ్రిగేషన్ షెడ్, ప్లాంటేషన్ పనులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ శైలేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## పంటకు తెగులు రైతుకు దిగులు

*మునగాల ప్రభాతవార్త:*



పంటకు తెగులుతో రైతులు దిగులు చెందుతున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండలంలో ఖరీఫ్ సీజన్‌లో వరి పేర్లకు పంట చివరి దశలో తాటాకు తెగులు సోకడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తెగులుకు నివారణ మందు లేకపోవడంతో ఏదో మందు పిచికారి చేస్తూ తాత్కాలికంగా ఉపశమనం పొందడం జరుగుతుంది. వాతావరణ ఉష్ణోగ్రతలు మార్పు కలగంతో ఈ తెగుళ్ల బారిన పడుతున్నట్లు తెలుస్తుంది. వారిపైర్లు చిరు పొట్ట దశ పొట్ట దశలో ఉన్నదని రైతులు తెలుపుతున్నారు. నారాయణ గూడెం, కృష్ణానగర్, తాడువాయి, బారఖతుగూడెం, ముకుందాపురం గ్రామాల్లో దీని ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఈ ఎండాకు తెగులుకు సెప్ట సైక్లిన్ ప్లాంటమైసిన్ మందులను పిచికారి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఏదేమైనప్పటికీ పంట చివరి దశలో ఈ తెగుళ్ల సోకటంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 17:*




గత మూడు సంవత్స రాఉలగా ఫీజు రియంబర్‌మెంట్ విద్యార్థుల స్కాలర్ షిప్స్ ఇవ్వకపోఇవడం చాలా దారుణమని వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని సృజన డిగ్రీ కళాశాల కరస్పాంఎడంట్ జూలకంటి అప్పారెడ్డి అవేదన వ్యక్తం చేశారు. గురువారం కళాశాల ముందు అందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్ మెంట్ చేయకపోవడం వల్ల యాజమాన్యాలు అప్పులు చేసి కళాశాల అద్దె, అద్యాపకుల జీతబత్యాలు చెల్లిస్తున్నప్పటికీ గత మూడు సంవతసగ్రలుగా తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తె కొత్త అప్పులు దొరకకా తీవ్ర అందోళనలో ప్రైవేటు కళాశాలలు నడువలేకపోతున్నామని నిరవదిక బంద్‌ను పాటిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్ మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో అద్యాపకులు, విద్యార్తులు తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

## శ్రీ వాల్మీకి మహార్షి జయంతి వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 17 పభాతవార్త*



చౌటుప్పల్ పురపాలిక కార్యాలయంలో గురువారం సంస్కృత సాహిత్యంలో ఆదికవిగా పేరొందిన శ్రీ వాల్మీకి మహార్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, కామిశెట్టి భాస్కర్‌గుప్తా, మున్సిపల్ మేనేజర్ డి.శ్రీధర్‌రెడ్డి నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.




## పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ

*నడిగూడెం,అక్టోబర్17, ప్రభాతవార్త :*



మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలకు ఎస్సీగా పనిచేస్తున్న కొల్లు సురేష్‌కుమార్ గురువారం కంప్యూటర్లు, ప్రింటర్లు బహూకరించారు. సురేష్‌కుమార్ తల్లిదండ్రులు కొల్లు అప్పారావు, రాజ్యలక్ష్మిలు వీటిని పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతికు అందించారు. గతంలో కూడా డెస్క్ బెంచీలు, మినరల్ వాటర్ ప్లాంట్, కుట్టుమిషన్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను సురేష్‌కుమార్ అందజేశారు. పాఠశాలలో చదువుకుని ఐపీఎస్ పూర్తి చేసి ఎస్పీగా ఉద్యోగాన్ని సాధించి చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా అభివృద్ధికి ఆయన సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులను ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టు శాలువలతో సన్మానించారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, శ్రీనివాసరావు, సీతారామయ్య, శ్రీహరి, యాదగిరి, నందిగామ రామారావు, రజియాభేగం, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందించాలి

*నడిగూడెం,అక్టోబర్17, ప్రభాతవార్త :*



మండలంలోని సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈవో ఉపేందర్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ .. విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందించాలని, భాషపై పట్టు సాధించేలా చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు ఆంగ్ల భాషలో మంచి నైపుణ్యాన్ని సాధించేలా ఉపాద్యాయులు కృషి చేస్తే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులంతా సమయ పాలన పాటించాలన్నారు. పాఠశాల ప్రగతిపై చర్చించారు. ఈ కారనక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు, ఉపాద్యాయులు సుజాత, వెంకన్న, సీఆర్‌పీ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఈడి లైట్లు అందజేత

**బీబీనగర్, అక్టోబర్ 17 పభాతవార్త** బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీకి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నైజ150000 లతో సమకూర్చిన 60 ఎల్ ఈడి లైట్లను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులు మంద పెంటయ్య, క్యాషియర్ ఆకుల శేషు, హనుమంతరావు, అరిగె శ్రీధర్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, బండమీది జంగయ్య, దేశం శ్రీనివాస్, చంద్రగాని కొండల్‌గౌడ్, ములగరం పాండు, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రగాని దానయ్య, మంద భూపాల్, మునిగళ్ల కృష్ణ, బండమీది భాస్కర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్ తదితరులున్నారు.

# రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా బొట్టు గూడ పాఠశాల నిర్మాణం

మొదటి పేజి తరువాయి...

గురువారం ఆయన బొట్టుగూడా ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్మిస్తున్న ఈ పాఠశాల నిర్మాణ పనులకు ఇటీవలే మంత్రి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటివరకే పాఠశాల బేస్మెంట్ పిల్లర్ పనులు పూర్తికాగా, మంత్రి ఆ పనులను పర్యవేక్షించడమే కాకుండా, కాంట్రాక్టర్‌కు, పాఠశాల హెడ్ మాస్టర్‌కు పలు సూచనలు చేశారు. బొట్టుగూడ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయికి మించి నిర్మాణం చేపట్టాలని, అన్ని తరగతి గదులలో డిజిటల్ టీవీల ఏర్పాటు, ప్రత్యేకించి 9, 10 తరగతులకు ప్రత్యేక డిజిటల్ తరగతులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా పాఠశాల నిర్మాణం చేపటా ్టలని ఆదేశించారు. అన్ని తరగతుల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు, స్పోర్ట్స్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకించి అదనపు తరగతులను నిర్వహిస్తామని, పాఠశాలలో అన్ని గదులలో ఏసీతో పాటు, విద్యార్థులకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పార్కింగ్, అలాగే అధునాతన టైల్స్, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ లైటింగ్ వంటి పనులలో ఎలాంటి నాణ్యత లోపించకుండా నిర్మాణం చేపట్టాలని



ఆదేశించారు. భవిష్యత్తులో అవసరమైతే మరో అంతస్తు నిర్మించేందుకు అవకాశం ఉండేలా నిర్మాణం ఉండాలని అన్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పోటీల తత్వాన్ని పెంపొందించుకోవాలి





: ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 17:** ద్యార్థులు సమాజంలో రాణించాలంటే పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు స్నేహ సంబందాలు= మెరుగవుతాయని పోటీల్లో గెలుపు ఓటములు సమాజమని ఓడిపోయిన వారు నిరాకు లోనుకాకుండా మళ్లీ పోరాట ప్రతిమను ప్రదర్శించి గెలిచేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి పెద్దపీఠ వేసిందని మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు సూచికగా పావురాన్ని గాలిలోకి ఎగురవేశారు. అనంతరం కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించి అట అడి విద్యార్తులను ఉత్సాహపరిచారు. మండల విద్యాదికారి గుండా కృష్ణమూర్తి= అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, పీఈటీల బాధ్యులు వాసుదేవరావు, నాయకులు కాకునూరి నారాయణగౌడ్, పిల్లి అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, నిమ్మల లక్ష్మారెడ్డి, కుకుడాల అంజనేయులు, నాగరాజు, ఉపేందర్, హన్మంతరెడ్డి, కోట నాగిరెడ్డి, సుదారాణి, పీఈటీ వెంకట్‌రాంరెడ్డి, శోభ, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి సైదులు, అరవింద్, అక్కయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణకు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఆయా ప్రాజెక్టుల కింద భూ సేకరణపై గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల కింద భూ సేకరణకు గుర్తించిన భూమి, ముందుగా అత్యవసరంగా అవసరమయ్యే భూమి జాబితా తయారు చేసుకోని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు గాను రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఫారెస్ట్ భూమి విషయంలో ఆర్డివో, తహసీల్దార్, డిఎస్ఓలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోని ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పరిష్కరించాలని అన్నారు. భూ సేకరణ బడ్జెట్‌కు ఏలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. అన్ని ఎత్తిపోతల పథకాల కింద భూ సేకరణ పివి స్థాయిలో ఉన్న వాటన్నిటికి వారం రోజుల్లో ఆర్డర్ పాస్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భూ సేకరణకు సంబందించి ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు. పట్టా భూములు, జనరల్ అవార్డులకు సంబంధించి రైతుల సమ్మతితో అవార్డులు పాస్ చేయాలని సూచించారు. ఇకపై ప్రతివారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. నెల్లికల్, నక్కలగండి తదితర ఎత్తిపోతల పథకాల కింద ఫారెస్ట్ భూములకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోని ముందుకు వెళతామని డిఎఫ్ఓ రాజశేఖర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఎఫ్ఓ రాజశేఖర్, ఆర్డివోలు శ్రీరాములు, సుబ్రమణ్యం, శ్రీదేవి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టాలి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 17:*

ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహా డిమాండ్ చేశారు. గురువారం అనుముల మండలం పంగవానికుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నందుకు, ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమీషన్‌ను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే జరిగిన తర్వాతనే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలన్నారు. తక్షనమే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్, వెలుగు నాగరాజు, కందుల బుచ్చిరాములు, మానుపాటి సతీష్, బైరు నర్సింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త



# సయ్యద్ లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మజీద్ నుండి ప్రారంభమైన సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి గంధం ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ కష్టాలు, ఆపదలో ఉన్నవారు మొక్కుకోని దర్శించుకునే సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి దర్గాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. వారం రోజుల పాటు జరుగుతున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని అన్నారు. ఈ ఉర్సు దర్గా అభివృద్ధిలో భాగంగా గతంలో గుట్ట పైకి వెళ్లేందుకు మెట్లు, కమాన్, ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. హిందు, ముస్లింలు కుల మతాలకతీతంగా గుట్టపైకి వెళ్లి సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రిని దర్శించుకునేందుకు త్వరలోనే సుమారు 30 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ ఇన్‌చార్జి ఆర్‌డిఓ శ్రీదేవి, డిఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే

*కట్టంగూర్,అక్టోబర్ 17,ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ పనిచేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని తేలువారిగూడెం, గంగదేవిగూడెం, తొట్లవారి గూడెంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నిరంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాబార్డు డిడిఎం వినయ్‌కుమార్, చైర్‌పర్సన్ చెవుగోని సైదమ్మ, డిఆర్‌డిఎస్ ఎన్‌జిఓ రమేష్, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, మండల వ్యవసాయాధికారి గిరిప్రసాద్, డైరెక్టర్లు పాల్వాయి లింగారెడ్డి, శీరీష, కొమ్ము రాజు, నాయకులు ఆవుల సైదులు, తేలు సత్తయ్య, ఎడ్ల పెద్దరాములు, కోణం ఎన్జీఓ ఫౌండేషన్ సభ్యులు మహేష్, సెంటర్ ఇన్‌చార్జి డి.అశోక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా బ్లాస్టింగ్

..నిబంధనలు తుంగలో తొక్కిన వైనం
...పేలుళ్ల శబ్దాలకు భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు
...చోద్యం చూస్తున్న అధికారులు





**చింతపల్లి,17అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలో కొందరు ఇష్టారాజ్యంగా బాంబు బ్లాస్టింగ్ చేస్తూ బావులు తవ్వుతున్నాగాని అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.మండల కేంద్ర పరిధిలో ఉన్న ఒక కోళ్లఫారంలో నీటి వసతికోసం త్రవ్వుతున్న బావిలో ఎలాంటి అనుమతులు లేకుండా జలెటిన్ స్టిక్స్ ను ఉపయోగించి పేలుడుకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.అయితే దాదాపు 20 ఫీట్లలోతు బావిని తవ్వి అందులో ఉన్న రాళ్లను పగలగొట్టడానికి అనుమతులు లేకుండా జిలెటిన్ స్టిక్స్ ను ఉపయోగించి బావిని తవ్వుతున్నారు.పగడివేళ్లలో కంప్రెషర్ మిషన్‌లతో డ్రిల్లింగ్ చేసి సాయంత్రం వేళ పేలుడుకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.అయితే ఇట్టి బావి సమీంలో చెరువు ఉన్నందున తమ కోళ్లకోసం భవిష్యత్తులో నీటి వసతి కల్పించడానికి చెరువు నీరును మళ్లిస్తారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాగా అనుమతులు లేని బ్లాసింగ్ కారణంగా పేలిన రాళ్ల సమీప ప్రాంతంలోని పంటలపై,చెరువులో పడటంతో ఇటు పంటకు, చెరువులో ఉన్న చేపలకు నష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తోంది.ఇనా సంబందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు స్తబ్ధంగా ఉండటంపట్ల పలువురు విమర్శిస్తున్నారు.ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి అనుమతులు లేని బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై భూగర్భ గనులు,రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులు చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




## బాలల పరిరక్షణ అవగాహన సదస్సు

మర్రిగూడ,17అక్టోబర్,ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరభీమనపల్లిలో గురువారం బాలల పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు,లింగ వివక్షత,బాల కార్మికులు,అక్రమ దత్తత ,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, ఐసిపిఎస్ సిబ్బంది రాము, స్కూల్ హెడ్మాస్టర్స్ సంజీవ్ రావ్,లచ్చిరామ్, టీచర్స్,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాలు చేసుకున్నవారిపై చర్యలు తీసుకోవాలి

...ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన గ్రామస్తులు

**చింతపల్లి,17అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింజమూరు రెవెన్యూ పరిధిలోగల సర్వే నెంబర్24 ఇనాం భూమిలో 2 ఎకరాల 18 గుంటల భూమి అక్రమ పట్టాలు చేసుకున్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం తహసీల్దార్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.గతంలో ఓఆర్‌సిలతోటి సర్వే నెంబర్ 24లో పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు.అందులో ఉన్న భాగస్తులు మొత్తంలో ఓఆర్సీ తీసుకున్నవారిలో కొంతమంది అమెండ్మెంట్ పెట్టుకుని ఆన్‌లైన్ రికార్డులో ఉన్నారు. మరి కొంతమంది రైతులు ఓఆర్సీ తీసుకున్న తరువాత తెలియక ధరణి ఆన్‌లైన్‌లో అమెండ్మెంట్ రాయించుకోలేక నేటికీ ధరణి ఆన్‌లైన్‌లో లేకుండా ఉన్నారని తెలిపారు.అట్టిభూమిపై కాస్తు కబ్జా వ్యవసాయం మాత్రం ఎవరి భూములు వారే చేసుకుంటున్నారు.ఓఆర్సిలు తీసుకున్నవారు కొంతమంది చనిపోగా, వారి స్థానంలో వారి కుమారులు ఉన్నారు.వారికి ఈ మధ్యకాలంలో ఓఆర్సి ని తమ పేరుమీద మార్చుకోవడానికి ధరణి ఆప్షన్ లేక మార్చుకోలేదని తెలిపారు.ఈ సమస్యను ఇదే అదనుగా చూసుకొని వింజమూరి గ్రామస్తులు కొందరు అధికారుల అండదండలతో తప్పుడు రికార్డులు సృష్టించి లేనిది ఉన్నట్లుగా రాయించుకుని భాగస్తులకు



రావల్సి నటువంటి భూమిని మొత్తం వారి మీదికి ధరణిలో మిస్సింగ్ ద్వారా 2ఎకరాల 18గుంటలు మార్చుకున్నారని ,ఇట్టి విషయంపై పూర్తి దస్తాలను పరిశీలించి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి విజయ్ కుమార్,ఆరెకంటి వెంకటయ్య, ఆరెకంటి రాములు,ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి అంజి,ఆరెకంటి ముత్తయ్య,ఏర్పుల రాజు, ఆరెకంటి రాములు,ఆరెకంటి భాగ్యమ్మ,ఆరెకంటి నరసింహ,యుగందర్, ఆరెకంటి కృష్ణ,ఆరెకంటి చంద్రమ్మ,ఆరెకంటి కోటేష్, ఆరెకంటి గిరిబాబు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గీత యజ్ఞం

...అన్నప్రసాద వితరణ



**నాంపల్లి,17అక్టోబర్,ప్రభాతవార్త:** నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ లక్ష్మి రామకోటి గీతజ్ఞాన సూరవ యజ్ఞం వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అనంతరెడ్డి,అనిత దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.పాల్గొన్న గురూజీలు దయానంద స్వామి,సతీమణి రాధానందతోపాటు పలువురు గురూజీలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గీత యజ్ఞం కమిటీ సభ్యులు సంగేపు పరంధాములు, కామరపోయిన ఈశ్వరయ్య, పరంధాములు, కామిశెట్టి శ్రీకాంత్, కైలాసమ్మ,ఏరెడ్ల నర్సి రెడ్డి, మనోహరమ్మ, అంబల్ల చెన్నయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,సింగరపు గిరి, పూల శ్రీను, తిరుమణి శేఖర్,పూల చక్రి,పూల శ్రీను, చత్రపతి, భిక్షమయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమయ్య గుడిలో ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు

కట్టంగూర్,అక్టోబర్ 17,ప్రభాతవార్త




మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీకంఠ మహేశ్వరస్వామిసురమాంబ దేవాలయంలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలను నిర్వహించారు.మండలపర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే వీరేశానికి కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కాగా ఇటీవల కట్టంగూర్‌లో శ్రీకంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కల్యాణోత్సవం జరిగిన విషయం విదితమే. ఆసమయంలో ఎమ్మెల్యే వీరేశం విదేశీ పర్యటనలో ఉండటంతో గురువారం మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో మాజీ జడ్పీటీసి మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు పెద్ది యాదగిరి,విద్యాకమిటీ మాజీ చైర్మన్ గుండ పరమేష్‌గౌడ్, కానుగు లింగయ్య,ఐతగోని సైదులుగౌడ్, చిత్తలూరి రాజు, మద్దెల గణేష్,నర్సింగ్ శేఖర్‌గౌడ్,చిక్కుల్ల లింగయ్య ఉన్నారు.

## పోషకాహారంలోపాన్ని అధిగమించాలి : ఎంఈఓ

డిండి,అక్టోబర్ 17 ప్రభాతవార్త

చిన్నారులు, గర్భిణులు,బాలింతలు,బాలికల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సెప్టెంబర్, అక్టోబర్ నెలను జాతీయ పోషకాహార మాసంగా ప్రకటించారని ఎంఈఓ గోప్యానాయక్ అన్నారు. బుధవారం





స్థానిక జెడ్పీ హైస్కూల్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోషణ్ అభియాన్లో భాగంగా ఈ నెల ఒకటి నుంచి పోషకాహార కార్యక్రమాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆరోగ్య రక్షణ, రక్తహీనత నివారణ, ఆరేళ్లలోపు పిల్లల్లో ఎత్తు, బరువు కొలతలు చేపట్టి పెరుగదల పర్యవేక్షించాల్సి ఉంటుందని వివరించారు. కిశోర బాలికల ఆరోగ్యం ఆహారంపైనే ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారికి అవసరమైన పోషకాహారం అందిస్తేనే శారీరక వికాసం సాధ్యమని లేకుంటే అనేక రుగ్మతల బారిన పడాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆఫీసర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉన్న ఊర్లో ఉద్యోగం సంపాదించాడు

**డిండి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** మండలకేంద్రానికి చెందిన చింతకుంట్ల కరుణాకర్ కుమారుడు చింతకుంట్ల సందీప్ ఇటీవల విడుదల చేసిన డీఎస్సి ఫలితాల్లో ర్యాంకు సంపాదించాడు. అదేవిధంగా బుధవారం నిర్వహించిన కౌన్సెలింగ్ పరీక్షల్లో డిండి మండలకేంద్రంలోని ఎంపిపిఎస్ డిండిలో ఎస్‌జిటిగా జాయిన్ అయ్యాడు. ఈసందర్భంగా సొంత గ్రామంలోని పాఠశాలలో చదివి అదే గ్రామానికి, అదే పాఠశాలకు ఉపాధ్యాయునిగా ఎంపికవ్వడం ఎంతో ఆనందంగా ఉందని సందీప్ వెల్లడించారు. తాను పనిచేసిన పాఠశాలకు, సొంత ఊరుకు మంచి గుర్తింపును తెస్తానని ఈసందర్భంగా సందీప్ వెల్లడించారు.



# ఆధ్యాత్మికత అలవర్చుకోండి

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 17,ప్రభాతవార్త**:దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా రెండో రోజు గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణలతో సంప్రదాయబద్ధంగా జరిపించారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి హాజరై స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి, భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనసు ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. వేణుగోపాలస్వామి ఆశీస్సులతో అందరూ సుఖ



సంతోషాలతో, పంటలు సమృద్ధిగా పండి, రైతన్నలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా స్వామివారి ఆలయానికి వస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నార్కట్‌పల్లి మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, దేవాలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, పోకల దేవదాసు, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహా, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, నాయకులు బట్టు అయిలేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఐకెపి సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 17 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు మరియు సిబ్బంది ఒకరికొకరు సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ధాన్యం సేకరణ జరగాలని వారు సూచించారు. అనంతరం స్థానిక నేతలు మాట్లాడుతూ అధికారులు సిబ్బంది రైతుల పట్ల కొంచెం కఠినంగా వ్యవహరించకుండా ధాన్యం అమ్ముకోవడానికి సౌకర్యాల కల్పనలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్‌రావు, పిఏసిఎస్ చైర్మెన్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జమారుద్దీన్, ఎంపిడిఒ చంద్రశేఖర్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ జాన్‌మియా, పిఏసిఎస్ డైరెక్టర్ బుజంగరావు, సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏసుపాదం, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఐకెపి అధికారులు సిబ్బంది, సంఘబంధం సభ్యులు, హమాలీలు, రైతు సోదరులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన



***చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :***

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పీఆర్‌టియూ టీఎస్ ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్ మాట్లాడుతూ పిఆర్‌టియూ టిఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగలి శ్రీపాల్ రెడ్డికి ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకు ఉపాధ్యాయులంతా ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియూ టిఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారంలో పీఆర్‌టియూటిఎస్ సంఘం ముఖ్యపాత్ర పోషించిందన్నారు. అర్హతగల ఉపాధ్యాయులందరూ ఓటు హక్కును వినియోగించుకొని సంఘం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం ఓటు నమోదుకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాదం బిక్షపతి, ఉపాధ్యాక్షులు వల్లెం నాగరాజు, దారా గోవర్ధన్, కార్యదర్శి వెంకటరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిలకరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేబల్లె శరత్, శ్రీనివాసచారి, మండల అసోసియేట్ అధ్యక్షులు పి వెంకట్రావు, మహిళా ఉపాధ్యాక్షులు సిహెచ్. అజిత, ఎన్. సైదులు, వెలిమినేడు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వై.నర్సి రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుష్పలత మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

***చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :***

చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆరూరి కృష్ణ సతీమణి ఆరూరి పుష్పలత అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. గురువారం విషయం తెలుసుకున్న



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆ గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి పుష్పలత పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె భర్త కృష్ణను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు ఆరూరి లాలమ్మస్వామి, మర్రి జలేందర్ రెడ్డి, నాయకులు ముద్దసాని వెంకట రమణారెడ్డి, గుండ రమేష్, మోకిడి నర్సింహా, సిందె ఆంజనేయులు, జుంజు రాజు, ప్రతాపరెడ్డి ఉన్నారు.

## బాలాజీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 17 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కౌన్సిలర్లు పన్నాల పావని-శ్రీనివాస్‌రెడ్డి, యాసారపు లక్ష్మి-వెంకన్న నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సాంబయ్య, చామల శ్రీనివాస్, రాఘవరెడ్డి, కౌన్సిలర్లు గాజుల సుకన్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏసుపాదం, వెంకటేశ్వరరావు, భిక్షంరెడ్డి, రవి, స్వామి, కొండయ్య, వెంకటయ్య, కృష్ణమూర్తి, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

## రూపని లింగయ్యకు కాంగ్రెస్ నాయకుల నివాళి

***చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :***



చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూపని లింగయ్య, రూపని నాగరాజు తండ్రి రూపని యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం గ్రామంలోని మృతిడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సుందర్ యాదవ్, గంధం రాజ్ కుమార్, వలిగొండ సత్యనారాయణ, మెట్టు నాగశంకర్, గురిజ లింగస్వామి, రెడ్డిమల్ల నర్సింహా, కోనేటి కృష్ణ, రూపని గణేష్ హాజరై యాదయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్ ఎదుగుదలకి విద్య చాలా ముఖ్యం

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** కొండ మల్లేపల్లి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలు ప్రధానో పాధ్యాయులు సమన్వయ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి రమావత్ నాగేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలో ఉన్న పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు వారి బోధన అభ్యసన సామర్థ్యాలు పెంపొందేలా కృషి చేయాలనా న్నరు. మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహణ నిర్వహణ చేసేలా మండలములో ఉన్న అన్ని పాఠశాలలు సమన్వయంతో విద్యార్థులకు మెరుగుదలకై కృషి చేయాలని తెలిపారు.



## గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను ఈ నెల 19, 20వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కార్మికులు, నాయకులు ఘనంగా నిర్వహించాలని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. 1957వ సంవత్సరంలో ఖమ్మం జిల్లా పరిధిలోని గార్ల గ్రామంలో గీత పనివారల సంఘాన్ని ధర్మభిక్షం స్థాపించాడని, అనంతరం ప్రతి గ్రామంలో గీత పని వారల సంఘాలను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. గీత కార్మికుల హక్కుల సాధనకోసం నిరంతరం పోరాడేది గీత పనివారల సంఘం అని అన్నారు.



# రాష్ట్రంలో మాయమాటలతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

తుంగతుర్తి 17 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక హామీని నెరవేర్చలేదని అన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని విమర్శించారు. రాష్ట్రంలో మైనారిటీ గురుకుల పాఠశాలలకు నెల నెల కిరాయిలు ఇవ్వకుండా యజమాన్యాలన్ని ఇబ్బందులకు గురి చేస్తూ తిరిగి యజమాన్యాల పైన కేసులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. రైతులకు అన్ని ధాన్యాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న ధాన్యానికే ఇస్తామని అనడాన్ని విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా రైతాంగానికి వెంటనే ప్రతి రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజులలో పూర్తి చేస్తానన్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. వృద్దాప్య పెన్షన్ 4000 రూపాయలు ఇస్తానన్న మాట నెరవేర్చలేదని మహిళలకు యువకులకు విద్యార్థులకు నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ఇప్పుడు హైడ్రా పేరుతో ప్రజలను భయకంపితులను చేసి పబ్బం గడుపుతోందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, గుండగాని దుర్గయ్య, మాజీ సర్పంచ్‌లు విరోజీ, వెంకన్న, మేఘానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి 17 (ప్రభాతవార్త)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శేష్‌కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కొమ్ము రాంబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, నల్లు రామచంద్రారెడ్డి, సిసి బొజ్జగిరి నర్మద, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అతిసార నిర్మూలనకు పరిశుభ్రతే ప్రాముఖ్యం

**- డిస్ట్రిక్ట్ ఎపిడెమియాలజిస్ట్ సతీష్**

**- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత**

చింతలపాలెం అక్టోబర్ 17 (ప్రభాతవార్త)

అతిసార నిర్మూలనకు పరిశుభ్రతే ప్రాముఖ్యం అని డిస్ట్రిక్ట్ ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సతీష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ముత్యాలమ్మ గుడి వీధిని సందర్శించారు. డయేరియా కేసుల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రెండు డయేరియా కేసులను గుర్తించినట్లు తెలిపారు. వారు నిలకడగా ఉన్నారని, వారికి మందులను, పండ్లను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ గుడి వీధిలో ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ తాగునీరు, ఆహార పదార్థాలు కలుషితం కావడం వలన డయేరియా సోకుతుందన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని, మాంసాహారం, చేపలకు దూరంగా ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోవాలని, చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి వీరయ్య, మెడికల్ ఆఫీసర్ సచిన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెయిల్ సూపర్‌వైజర్ రాజకుమార్, హెల్త్ అసిస్టెంట్ రాములు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధులబారిన పడకుండా పశుసంపదను సంరక్షించుకోవాలి

**..జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్‌రెడ్డి**

త్రిపురారం,17అక్టోబర్,(ప్రభాతవార్త):

రైతులకు వ్యవసాయంతోపాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పాడి పరిశ్రమలోని ప్రధాన ఆదాయ వనరులను అందిస్తున్న పశు సంపదను వ్యాధులబారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సంరక్షించుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కరణ కార్యక్రమాన్ని త్రిపురారం ,అంజనపల్లి గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన టీకా కరణ జరుగుతున్న తీరు,అందులో పాల్గొంటున్న పశు వైద్య బృందంలోని సభ్యుల పనితీరును సమీక్షించి ,టీకా కరణ కార్యక్రమంలో రైతులకు ముందస్తు సమాచారం అందించి ఈ కార్యక్రమాన్ని వారు వినియోగించుకునేలా చూడాలన్నారు. టీకా కరణ కార్యక్రమాన్ని సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకుని వైద్య బృందానికి పలు సూచనలు చేశారు. 14 ఆవులు 356 టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ చందూరి నాగేంద్ర ,సంకలమద్ది శశికళలు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేస్తే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

రాజపేట, అక్టోబర్ 17 (ప్రభాతవార్త) :

రాజాపేట మండలాన్ని, ఆలేరు నియోజవకర్గంలోని పలు గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీరు అందించే 15వ ప్యాకేజీ పనులు గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయం లో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత దాదాపు పూర్తి చేయగా మిగిలిన కాల్వను మూడు నెలల్లో పూర్తి చేస్తానని, అవసరమైతే సొంత డబ్బులు వెచ్చిస్తానని ప్రకటించిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చినట్లయితే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని



బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడుతూ అపర భగీరథుని వలె సాగునీరు రావడం కోసం అనేక ప్రాజెక్టులను నిర్మించి వాటి ద్వారా సాగునీరు అందించారన్నారు. ఆలేరు ప్రాంతానికి రాజపేట మండలంలోని కొంత భాగానికి నీరు రావాలంటే మల్లన్న సాగర్ నుంచి ఓటి ద్వారా 19 కిలో మీటర్ల మేర కాలువ తవ్వితే ఎలాంటి పంపింగన అవసరం లేకుండా డైరెక్ట్‌గా నీళ్ల వస్తాయని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు చెప్పడంతో మంత్రి వెంటనే అధికారులకు పిలుపు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయే రైతులకు నష్ట పరిహారం కూడా 12కోట్ల 40 లక్షలు మంజూరు చేసి రైతు ఖాతాలో కూడా అప్పటి విప్ వేయించారన్నారు. ఇంకా ఆరు కిలో మీటర్ల మేర కాల్వ పనులు పూర్తి అయితే రాజపేట మండలం సస్యశ్యామలం అవుతుందని మాజీ విప్ ఈ మధ్య జరిగిన పత్రిక సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. దీనిని గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు మాజీ విప్ మంజూరు చేసినటువంటి కాలువను పరిశీలించి, ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కాల్వ పనులు పూర్తి చేస్తే నీళ్ల వస్తాయని ఫోన్‌లో చెప్పడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మూడు నెలల్లో సొంత నిధులతో కాల్వ తవ్విస్తానని మాట ఇచ్చాడని, ఈ మాటను రాజపేట మండల టీఆర్ఎస్ పార్టీ పూర్తిగా స్వాగతిస్తూ, సంతోషిస్తున్నామన్నారు. మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తే పాలాభిషేకం, పట్టాభిషేకం చేస్తామని, రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే బీఆర్ఎస్ ఉద్దేశమని సట్టు తిరుమలేష్ అన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కవచం

**-అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నాం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

ఆలేరు (ప్రభాతవార్త):

తాటి చెట్లపై నుంచి కల్లు తీసే గౌడ కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం స్థాయి కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈత చెట్టు, తాడిచెట్టు జీవనాధారంగా కొనసాగుతున్న గౌడ సోదరులకు అవసరమైన సహాయం అందించేందుకు కాటమయ్య కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కుల వృత్తులు చేస్తున్న సమయంలో జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు రక్షణ కవచంగా నిలిచే కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందిస్తున్నామన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదాలు జరిగితే పరిహారం సైతం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక లీకేజీలను, ఆడంబరాలను అరికడుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు, సీఐ దీపిక, ఎస్ఐ విజయ సారధి, ఏఎంసీ డైరెక్టర్ సత్యం, ఎగ్గిడి యాదగిరి, రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, లోకేష్, ముదిగొండ శ్రీకాంత్, పొరల సతీష్, బీజాన భాస్కర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తాం

## మణిపూర్ సంఘటన మరువలేనిదని

## ఐద్వాజిల్లా 13వ మహాసభలలో

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

*నల్లగొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త :*

దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరించి, మహిళల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ వెల్లడించారు. గురువారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో ఐద్వా నల్గొండ జిల్లా 13వ మహాసభలు జరిగాయి. మహాసభలలో అధ్యక్ష వర్గంగా పోలెబోయిన వరలక్ష్మి జిల్లా సరోజ తుమ్మల పద్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి సంఘం జెండాను ఆవిష్కరించి మహాసభలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మనవాద ప్రభుత్వం వచ్చినప్పటినుండి మహిళలపై అనేక రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. మణిపూర్ సంఘటన మరువలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించని ఏదేశం ముందుకు పోదని అన్నారు. మహిళల హక్కుల రక్షణకై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు ధరలు పెరిగి ప్రజలు కొనలేని తినలేని స్థితికి వెళ్తున్నారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆమె అన్నారు. పేదలకు మహిళలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి నిధులు విడుదల చేయకుండా పనులు కల్పించకుండా తీవ్రమైన నష్టం ప్రజలకు చేస్తున్నారని అన్నారు. ఉపాధి పనులు కల్పించినట్లయితే జీవన ప్రమాణాలలో మెరుగుదల ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవించే పరిస్థితులు ఉన్నాయని కానీ ప్రభుత్వాలు వాటిని విస్మరించాయని ప్రపంచ దేశాలలో తలదించుకునే విధంగా భారతదేశం ఆకలి రాజ్యంగా మిగులిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళలకు 2500 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి నేటికీ అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పావలా వడ్డీరుణాలు నేటికీ అందడం లేదని పొదుపు మహిళలను లక్షాధికారులను చేస్తామని లక్ష్యం ఏమైందని తెలిపారు. కనీసం బతుకమ్మ పండుగకు చీరలు ఇవ్వలేదని ప్రభుత్వంగా మిగిలిందని అన్నారు. పేదలకు రేషన్ కార్డులు పెన్షన్లు అమలు చేయాలని కోరారు. విద్యావైద్యం అందని ద్రాక్షగా మిగిలిందని ప్రైవేటు ఆస్పుతుల భారిన బడి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 21, 22, 23 తేదీలలో ఖమ్మంలో జరిగే అఖిల భారతప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాదిమందిగా పాల్గొనాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని రోజు రోజుకు మహిళలపై వృద్ధులపై చిన్నారులపై అగాయిత్యాలు పెరుగుతున్నాయని అన్నా అనంతరం గత మూడు సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాలు భవిష్యత్తులో సంఘం నిర్వహించవలసిన ఉద్యమాలను పోరాటాలను వివరించారు.

సంఘం నూతన కమిటి ఎన్నిక :

అధ్యక్షురాలుగా పోలేబోయిన వరలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలడుగు ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా జిట్టా సరోజ, కొండ అనురాధ, నాగమణి, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, నిమ్మల పద్మ, కారంపూడి ధనలక్ష్మి, పాదూరి గోవర్ధన, మేకల వర్ణ దామెర లక్ష్మి, ఎండి సుల్తానా, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అధ్యక్షులు, నరేష్ పాల్గొని మాట్లాడారు. ప్రజానాట్యమండలి కళాకారులు చంద్రమౌళి శంకర్ బృందం పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో డైడా జానకమ్మా, మండల కార్యదర్శులు, ఉమా, మంజుల, పార్వతమ్మ, నాగమణి, ఇందిరా, కౌసల్య, అరుణ, అంజమ్మ, సాబేర,శరత్, సంధ్యా, నాగమణి, భార్గవి, బొల్లోజు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.







# మత్స్య కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, అక్టోబర్ 17 పభాతవార్త*

మత్స్య కారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిమత్స్య కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్స్య కారులకు వంద శాతం సబ్సీడితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ కార్పోరేసన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ఆయన గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నాసిరకం చేపలను పంపిణీ చేశారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ఏడాది ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. చెరువులు ఆలస్యంగా నిండడంతో చేప పిల్లలు వేయడం కొంత ఆలస్యమైందని, హరీష్‌రావు తెలిసి మాట్లాడుతున్నాడో.. తెలియక మాట్లాడుతున్నాడో అతనికి అర్థం కావడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాసిరకం చేపలతో పాటు నాసిరకం గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఇప్పటికీ డబ్బులు డిపాజిట్ చేసిన గొర్రెల పంపిణీ జరగలేదన్నారు. చెరువల్లో 2.50 లక్షల చేప పిల్లలను వదిడం జరిగిందన్నారు. ముదిరాజ్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజవకర్గంలోని కాలువలు అభివృది కోసం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలవడం జరిగిందని, కాలువల అభివృద్ధి కోసం త్వరలోనే నిధ/లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డుతో హైద్రాబాద్ ఎంతగానో అబివృద్ధి చెందిందో మూసీ నదిని ప్రక్షాళన చేస్తే హైద్రాబాద్ ఇంకా అబివృద్ధి చెందుతుందన్నారు. మూసీ నది ప్రక్షాళన చేస్తే రైతులు ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. మూసీ రివర్ బిట్స్ మీద ఉన్న ఇల్లు పోతున్న వారికి ప్రభుత్వం మంచి ఇండ్లను మంచి ఇండ్లను ఇస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూసీ నది ప్రక్షాళనతో అందరికీ మేలు జరగుతుందన్నాంరు. మూసీ నది ప్రక్షళనను బిఆర్ఎస్ రాజకీయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారి రాజారాం, జెడ్పీ సిఇఓ ఎన్.శోభారాణి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పంజాల రామాంజనేయులు, గోళి పింగల్‌రెడ్డి, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, సందిగారి బసవయ్య, సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల పెంటయ్య, వెంకటేశం, బెండ ప్రవీణ్, మత్స్య కారులు తదితరులున్నారు.



# యువత వ్యసనాలకు బానిసలు కావద్దు

## -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*భువనగిరి ప్రభాతవార్త:*

యువత చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థులు, క్రీడాకారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఉద్దేశంతో సీఎం కప్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమేకాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి, జిల్లా పరిషత్ శోభారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి, కె.ధనంజనేయులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా అధికారులు జైపాల్ రెడ్డి రమణి, ఉమెన్ అండ్ వెల్ఫేర్ అధికారులు హేమలత, నికిత, పుష్ప భారగ్వఇ, పర్వతారోహిని, అన్విత రెడ్డి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహర్షి వాల్మీకిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*

అది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణం చదివినప్పుడల్లా అందరికీ ఆదికవి వాల్మీకి గుర్తుకు వస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శకావ్యం రామాయణమని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. రామాయణంలో మానవ విలువలు గురించి, మనిషి ఎలా ఉండాలో తెలియజేసిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయాకమని, వారి స్ఫూర్తితో నేటితరం ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతీ రోజు మనం చేసే పనుల్లో మంచి, చెడును గ్రహించి మానవత దృక్పథం కలిగి ఉండాలని, అలాగే చేసే ప్రతీ పనిని అంకితభావంతో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య, కలెక్టరేట్ ఏఓ జగన్ మోహన్ ప్రసాద్, వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ రాజయ్య, కమ్యూనిటీ సభ్యులు, వివిధ శాఖలకి చెందిన అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# శెట్టిపాలెంలో కీడొచ్చిందంటూ..ఊరు వదిలిన జనం

**-వనభోజనాల పేరుతో ఊరంతా ఖాళీ అయిన వైనం..**

*వేములపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

పల్లెల్లో మూఢనమ్మకాల మూఢత్వం విడనాడం లేదు.జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామం అది..చుట్టూ పరిశ్రమలు విస్తరించిఉండగా వాడవాడకు ఎందరో విద్యావంతులు..మరెందరో ఉద్యోగులు కలగలిసి ఉన్న గ్రామానికి కీడు వచ్చిందంటూ..ఊరు విడిచి వెళ్లిన వైనం..ఏడాద కాలంగా వరుస మరణాలు చోటు చేసుకుంటున్నాయి.వయసు తీరిన వారు కొందరైతే..మరికొందరు అనుకొని సంఘటనలు, రోడ్డు ప్రమాదాలబారీన పడి మృతి చెందిన వారు ఉన్నారు. ఏడాదికాలంలో 76 మంది మృతి చెందగా అందులో 32మంది యువకులు, 21 మంది 50ఏళ్ల లోపువారు మరో 23 మంది వృద్ధులు ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్మహత్య, అరోగ్య బారిన పడి యువకులు ప్రతి నెల సగటున ముగ్గురిచొప్పనమృతి చెందిన నేపథ్యంలో గ్రామ పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గ్రామ దేవతలకు శాంతి కలగజేయకపోవడంతో కీడు అవహించిమృత్యు ఘోష వినిపిస్తుందన్న మూఢ విశ్వాన్ని బలపర్చడంతో ఊరు ఊరుంతా ఖాళీ చేసేందుకు సిద్దపడింది. శ్రావణమాసం సందర్భంగాగ్రామంలో వన భోజనాలు నిర్వహించినప్పటికీ గ్రామస్తులంతా ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించలేదని నిర్ధారణకు వచ్చారు. దీంతోమరో మారు ఊరు వదిలి వన భోజనాలు నిర్వహించుకోవాలంటూ గ్రామంలో టాంటాం సైతం వేయించడం జరిగింది. పెద్దల నిర్ణయానికికట్టుబడిన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన చిన్నా పెద్దలంతా గురువారం ఖాళీ చేసి సాముహికవన భోజనాలకు ఊరు విడిచి వెళ్లారు. ఇదే గ్రామంలో గత 50వేల క్రితం వరుస మరణాలు చోటు చేసుకున్నట్లు స్థానికులైన పెద్దవారు చెబుతున్నారు.అప్పట్లోనూ గ్రామ పెద్దల తీర్మానం మేరకు సూర్యోదయానికి ముందే ఊరు ఖాళీ చేసి పొలిమేర అవతల వంటావార్పు నిర్వహించ కీడు తొలగించుకొనిసూర్య అస్తమయం తర్వాత గ్రామంలోకి తిరిగి ప్రవేశించారట. అదే తరహాలో ప్రస్తుతం ఊరు ఖాళీ చేసిన ప్రజలు, కంప్యూటర్ యుగంలోనూ మూఢనమ్మకాలకు గ్రామస్తులు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అమావాస్య.పున్నమి రోజులతో పాటు ప్రతి వారంలోవచ్చే గురు, అదివారాల్లో ప్రధాన కూడళ్లు వద్ద టెంకాయ, నిమ్మకాయలు, పసుపు, కుంకు, బొగ్గులు ఉంచి బాణామతిని తలపించే విధంగాపూజలు నిర్వహిస్తున్న తీరు ఇక్కడ ప్రత్యక్షమవుతోంది. దీంతో గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు వాటిని దాటేందుకుభయాందోళనలకు గురవుతున్న పరిస్థితి ప్రతి వారం దర్శనమిస్తోంది. మూఢ నమ్మకాలను బలపరుస్తున్న స్థానికులు తమ విశ్వాసాన్ని నిర్ధారించుకునేందుకుఏకంగా గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్దపడగా దీనిపై విద్యావంతులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు భిన్నాభిప్రాయాలువ్యక్తం చేస్తున్నారు.పోలీసులు గ్రామాలలో మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ..మిర్యాలగూడ డివిజన్‌లో పోలీసులే మూఢనమ్మకాలుపాటిస్తున్నారంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.






## ఘనంగా సాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్స వములు, అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయ స్వామివారికి సహస్ర నామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, దైవ నామస్మరణ భజనలు, అన న్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యం త ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎడ్ల సైదులు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి**



*నేరేడుచర్ల అక్టోబర్ 17 ప్రభాతవార్త*

కామ్రేడ్ ఎడ్ల సైదులు మృతి పట్ల సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ శాఖ కార్యదర్శి కామ్రేడ్ ఎడ్ల సైదులు సంతాపసభలో ఆయన చిత్రపటానికి పూలవ నాలలువేసి నివాళులర్పించి మాట్లా డుతూ కామ్రేడ్ సైదులు నేరేడుచర్ల సిపిఎం పార్టీలో, ప్రజా సంఘాలలో చురుకైన కార్యకర్తగా పని చేశారని, నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన పార్టీ ఎడల విశ్వాసంతో పని చేశారని అన్నారు. పార్టీ తరపున గ్రామ పంచాయితీలో వార్డు మెంబర్‌గా, పార్టీ శాఖ కార్యదర్శిగా, డివైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ప్రజలకు సేవలందించారన్నారు. ఆయన అకాల మరణం వారి కుటుంబానికి, పార్టీకి తీరని నష్టమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంతాపసభకు పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కమిటి సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మాజీ ఎంపిటిసి ముశం నరసింహా, నాయకులు రామ్మూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, మధు, మీనయ్య, శ్రీను, బొల్లేపల్లి శ్రీను, ఏసు, వెంకటేశ్వర్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడి ఇంటి ముందు శవంతో ధర్నా

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మాడ్గులపల్లి మండలం నారాయణపురంలో దుండగుల చేతలో హత్యకు గురైన కాకునూరి కొండయ్య మృతదేహాన్ని తమ్ముడు కాకునూరి శ్రీను చంపించాడనే అనుమానంతో మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, స్థానికులు కలిసి ధర్నా నిర్వహించారు. గురువారం కొండయ్య అంత్యక్రియల సందర్భంగా గ్రామానికి వచ్చిన బంధువులు శ్రీను ఇంటి ముందు శవాన్ని ఉంచి ధర్నా చేపట్టారు. శ్రీను, కొండయ్యల మధ్య భూ తగదాలు ఉండడంతో సూపారి ఇచ్చి హత్య చేయించాడని బంధువులు అవేదన వ్యక్తం చేశారు. నీ అన్నను చంపింది నువ్వే అంటూ ఇంటి శవంతో నిరసనతో పాటు అందోళనకు దిగారు.దీంతో పోలీసులు సర్ధి చెప్పడంతో బంధువులను అందోళను విరమించారు.



## అక్షర యోధునికి అశ్రునివాళి

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



అక్షర యోధుడు షాయబుల్లాఖాన్ 104వ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల అధ్యాపకులు గురువారం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలుశిరీష, పిఆర్‌టియు జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను అంతమొం దించాలంటూ నియంత్రత్వ విధానాలను ఎండగడుతూ వార్తలు రాసిన నిజమైనజర్నలిస్ట్ షోయబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి, పి.జగదీశ్వర్‌రెడ్డి, టి.శ్రీనివాస్‌రెడ్డి, డి.జలరాం, ఎన్.చంద్రకళ, డి.రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా పలిశెట్టి నర్సింహారావు

*మఠంపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని చౌటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా పలిశెట్టి నరి ్సంహారావు, గ్రామ శాఖ యూత్ అధ్యక్షునిగా కందుకూరి వీరాంజనేయులును పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన నాయకుల కు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలం

**.కూరగాయల దండలతో వినూత్న నిరసన**

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరలను నియంత్రించాలని, మధ్య తరగతి కుటుంబాలకు పెరుగుతున్న ధరలతో పెనుభారంపడుతుందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్‌లు పేర్కొన్నారు. గురువారంసిపిఎం కేంద్ర కమిటి పిలుపు మేరకు మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో కూరగాయలదండతో ధరలకు వ్యతిరేకంగా వినూత్న నిరసన కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని, నిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్యులకు ధరలు అందుబాటులో తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, సీతారాములు, నీరజ, సైదులు, వెంకన్న, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి వనరులను పెంచుకోవాలి

*వేములపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



గ్రామాలలో ఉన్న మంచినీటి వనరులను పెంచుకొని సద్వి నియోగం చేసుకోవాలని అర్‌డ బ్ల్యుఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం స్థానిక మండ లకేంద్రంలోని రైతు వేదికలో వేములపల్లి, మాడ్గులపల్లి మం డలాలకు చెందిన గ్రామ మం చినీటి సహాయకులకు చేతిపంపుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చేతిపంపులను మరమ్మతులు చేపట్టి మంచినీటి వసతులను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకట్‌రెడ్డి, ఏఈ గంగాభవాని, చేతిపంపుల జిల్లా అధ్యక్షులు జేరిపోతుల ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది జలాలతో సస్యశ్యామలం చేస్తా

## -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*

గోదావరి నది జలాలతో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆయన గంధమల్ల రిజర్వాయర్ ద్వారా గుండాల మండలం వస్తా కొండూరు గ్రామంలోని బిక్కేరువాగులో నిర్మించిన చెక్ డ్యాంలోకి జలాశయాలు చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన జలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని శ్యామలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సాగునీరు లేక ఎడారిగా మారినా ఆలేరు నియోజకవర్గంలో వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను తొలగించేందుకు ప్రణాళికబద్ధంతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటి వనరులను రప్పించి గుండాల మండలంలోని కొమ్మాయిపల్లి, వెల్మజాల, అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, మరిపడిగా సీతారాంపురం మరిపడిగ, గంగాపురం, తుర్కలషాపురం, మాసానిపల్లి, రామారం, వస్తా కొండూరు, బండ కొత్తపల్లి తదితర గ్రామాల పరిధిలోని చెరువులను, కుంటలను నింపడం జరుగుతుందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సంక్షేమ



అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పార్టీల తారతమ్యం లేకుండా కర్షకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ఎంపీపీలు ద్యాపకృష్ణారెడ్డి, నూనెమంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ కొండూరు విశాలాక్షి, నాయకులు వీర సరపు యాదగిరి గౌడ్, ఏలూరు రామ్ రెడ్డి, లింగాల అనిల్, సూదగాని రామచంద్రయ్య, పొన్నగాని నారాయణ, పొడిశెట్టి వెంకన్న, కోర్న నరేష్, ఆకుల ఆంజనేయులు, బత్తిని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌పిలకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి

## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు డిమాండ్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

ఆర్పిలకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు డిమాండ్ చేశారు. గురువారం ఆర్పి సమావేశం రామసాని వసంత అధ్యక్షుడు నిర్వహించగా సమావేశానికి మంచాల మధు హాజరై మాట్లాడుతూ.. ఆర్పీలతో అనేక పనులు చేయించుకుంటూ కనీసం ఆరు నెలల నుండి వతేనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్పీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆర్పీలకు తక్కువ వేతనం ఇస్తున్నారని నేడు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో వచ్చే వేతనం సరిపోని స్థితిలో ఉన్న అప్పుచేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందని అనేక ఇబ్బందులు ఉన్నా తక్కువ వేతనంతో పనిచేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆర్పీలను



గుర్తించి కనీస వేతనం అమలు చేసి, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, అదేవిధంగా ఆదివారం, పండుగ సెలవులను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, అనురాధ, పద్మజ చంద్రిక, చంద్రకళ, సుజాత, సురేఖ సంతోష, రమ్య పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చినుకు పడితే చిత్తడిగా మారి పాఠశాలలో నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని గురువారం మండల



పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాఠశాల ప్రాంతం మొత్తం చిత్తడిగా మారి నడవలేని పరిస్థితి ఏర్పడిందని, గతంలో కూడా మా పాఠశాలలో మట్టి పోయించాలని తమ దృష్టికి తీసుకొచ్చామని, దీనికి తోడు దాదాపుగా 700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పాఠశాలలో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని, వెంటనే వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామానుజుల రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు లే అవుట్ చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి

## -సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*

మరిపడిగ గ్రామంలోని పేదలం తా ఐక్యంగా పోరాడి ఇండ్ల స్థలాలు సాధించుకోవాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. గురువారం మరిపడిగ సీపీఎం గ్రామశాఖ సమావేశం అనంతుల పెద్ద రామయ్య అధ్యక్షతన జరిగింది. రాజు మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాలను వెంటనే లే అవుట్



చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపడిగ గ్రామ రెవెన్యూ శివారు 61,62,63,64 సర్వే నెంబర్లలోని ఐదెకరాల భూమిని సుమారు 32 సంవత్సరాలు క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఇండ్ల స్థలాల కోసం జాలిగామ రంగనాయకమ్మ వద్ద కొనుగోలు చేసి సుమారు 120 మందికి పైగా పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేసి లే అవుట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎవరికి వారు ఇష్టారాజ్యంగా అక్రమ కబ్జాలు, నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. స్థానిక ప్రజలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్‌లకు, తహసిల్దార్‌లకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. నెల రోజుల్లో ఇండ్ల స్థలాలను లే అవుట్ చేసి అర్హులైన వారికి స్థలాలను అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించి లే అవుట్ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. లేనియెడల నవంబర్ నెలలో మండల అర్హులైన పేదలను సమీకరించి తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సత్యనారాయణ, అనంతుల అంజయ్య, ఎండి.ఖాసిం పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు



*వలిగొండ, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు లైన సంఘటన గురువారం సాయంత్రం 5 గంటలకు చోటు చేసుకుంది. 108 వాహనాల సిబ్బంది తెలిపిన వివరాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న ఎం.డీ.ఆజిమొద్దీన్ 10వ తరగతి చదువుతున్న ఎండీ నజిమొద్దీన్ (14) అన్నచెల్లెళ్ళు స్కూల్ వదిలిన తరువాత తమ స్కూటీపై ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భువనగిరి నుంచి చిట్యాల వైపు వెలుతున్న తోషన్ వాహనం ఢీ కొనగా క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# సెల్ ఫోన్ పోయిన వెంటనే ఫిర్యాదు చేయాలి

## -రూరల్ ఎస్సై సంతోష్ కుమార్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన పి.బుచ్చయ్య తన ఇంటి నుంచి భువనగిరికి వెళ్ళుంటే మార్గం మధ్యలో తన మొబైల్ పోవడంతో భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా మొబైల్ సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నెంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్



ఆచూకీ కనిపెట్టిన రూరల్ పోలీసులు గురువారం బాధితుడికి అప్పగించారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని బాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు.

## బంగారు తాపడం నిమిత్తం భారీ విరాళం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలోని దివ్య విమాన గోపురానికి బంగారు తాపడం నిమిత్తం హైద్రాబాద్‌కు చెందిన కంకర సుద్వీర్‌రెడ్డి రూ.10,00,116ల విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు శ్రీస్వామి వారి వద్ద ప్రత్యేక దర్శనభాగ్యం కల్పించారు. వేదపండితులు పూజల అనంతరం వేదాశీర్వచనాన్ని అం దజేశారు. అనంతరం యాదగిరీషుడిని సినీనటుడు సుమన్ దర్శిం చుకున్నారు.






# నాలుగవ రోజుకి చేరుకున్న కళాశాలల బంద్

### -నల్ల బ్యాడ్జీలు ధరించి బైకు ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి వినతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ కొనసాగిస్తూ గురువారం భువనగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి వినాయక చౌరస్తా వద్దనున్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఈ క్రింది విధంగా అందజేశారు. అంబేద్కర్‌కి విన్నవించి తెలియజేశారు. గత మూడు సంవత్సరములుగా కళాశాలలకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనములు ప్రభుత్వం నుండి బకాయి ఉన్న కారణంగా కళాశాల నిర్వహణ కష్టతరంగా మారి అధ్యాపకుల వేతనాలు చెల్లించుకోలేక అప్పుల బాధలను భరిస్తూ కళాశాల మూసివేత దిశగా మా యొక్క పరిస్థితి కల్పించ సాగాయి దీనితో మేము కళాశాల నిరవధిక బంద్‌కు దిగవలసిన అవసరం ఏర్పడింది. ఇకనైనా ప్రభుత్వం దీని యందు పరిశీలించి తగిన న్యాయం చేయాలని మీ ద్వారా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ మహాత్మా



గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ యాకూబ్, జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, స్టాన్ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్, ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రతినిధులు, ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సింగన బోయిన మల్లేశం, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఉమ్మడి నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీ మధిర మల్లేశం, టైమ్స్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సోను, ప్రిన్సిపల్ వెంకన్న, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్, వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చింతల శివ, భువనగిరి పట్టణ అధ్యక్షులు రాహులు వారి యొక్క మద్దతును తెలియజేశారు.

## మూడు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేస్తే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



రాజాపేట మండలాన్ని, ఆలేరు నియోజవకర్గంలోని పలు గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీరు అందించే 15వ ప్యాకేజీ పనులు గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయం లో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత దాదాపు పూర్తి చేయగా మిగిలిన కాల్వను మూడు నెలల్లో పూర్తి చేస్తానని, అవసరమైతే సొంత డబ్బులు వెచ్చిస్తానని ప్రకటించిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చినట్లయితే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోయే రైతులకు నష్ట పరిహారం కూడా 12కోట్ల 40 లక్షలు మంజూరు చేసి రైతు ఖాతాలో కూడా అప్పటి విప్ వేయించారన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మూడు నెలల్లో సొంత నిధులతో కాల్వ తవ్విస్తానని మాట ఇచ్చాడని, మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తే పాలాభిషేకం, పట్టాభిషేకం చేస్తామని, రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే బీఆర్ఎస్ ఉద్ధేశమని సట్టు తిరుమలేష్ అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు వెంటనే చేయాలి

### -సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామం మార్కెట్ యార్డులో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో ధాన్యాలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని వారు అన్నారు. రైతు పండించిన ప్రతి గింజ వరి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మర్రిపల్లి మల్లయ్య, భాషబోయిన బుగ్గయ్య, మారుపాక సత్తయ్య, ఆవనగంటి సోమయ్య, బండ బీరయ్య, నిమ్మనగోటి మల్లయ్య, కూరెళ్ళ నాగయ్య, మారుపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో వాల్మీకి జయంతి

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



రాజపేట మండల పరిషత్ కారా ్యలయంలో గురువారం వాల్మీకి జయంతి కార్యక్రమం ఎంపిడివో కె. నాగవేణి అధ్యతన ఘనంగా నిర్వహించ ారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బ ంది, ఈ జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న యాదగిరీషుని భక్తులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి గురువారం దర్శనం నిమిత్తం విచ్చేసిన ఎన్.కిరణ్ అనే భక్తుడు ఆలయ పరిధిలో పడిపోయిన వెంకటేశ్వర స్వామి వారి వెండి విగ్రహం, రూ.30వేల నగదును దొరకడంతో వెంటనే ఆలయ ఆవరణలో విధులు నిర్వహిస్తున్న బీడు టీం, సభ్యులకు, ఎమెన్ హెచ్‌జీ పార్వతికి అందజేసి, పడేసుకున్న భక్తులను గుర్తించి అందజేశారు. ఈ సందర్భంగా సదరు భక్తులు ఆనందాన్ని వ్యక్తం కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామ సహాయకులకు ఎల్ట్రకిక్ పంప్ సెట్స్‌పై శిక్షణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మండల పరిధిలోని గ్రామాల మంచి నీటి సహాయకుల శిక్షణలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ పంప్సెట్ మరమ్మతు, నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ గుండురావు, సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ గుండురావు, సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ పి.ఆర్.రాకేశ్, ఫాల్కన్ కంపెనీ ప్రతినిధి ఫీరోజ్ఖాన్, టీఓటీ బీరప్ప, మండల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నమిలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ ఎన్నిక

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నెమిల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రావ ంశాఖ ఆధ్వర్యంలో కార్యకం ్తలు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంది రమ్మ ఇల్లు కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఎస్సీ,ఎస్టీ త రుపున ఒకరిని, బీసీ ఉప కులాల నుండి ఒకరిని నియమించారు. ఓసి నుండి ఒకరిని నియమించినట్లు చెప్పారు. మహిళ సమ భావన సంఘాల తరుపున ఇద్దరు మహిళలను నియమించినట్లు వివరించారు. ధర్మ హరినాద్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ నుండి కొలిపాక యాదగిరి, జెట్ట సిద్దులు, పండుగ స్వరూప, వేముల పావనిలను ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీని నియమించారు.

## 20న వేములవాడలో 12 గంటల నిర్వరామ భజన కార్యక్రమం

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

ఈనెల 20వ తేదీన వేములవాడలో 12 గంటల నిర్వరామ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు వేల్పుల పెద్ది రాజయ్య తెలిపారు .

# 27న మహా రుద్రాభిషేకానికి జయప్రదం చేయండి



హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
ఈనెల 27న పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే అఖండ మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని నిర్వహణకమిటి సభ్యులు పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు, ఒరుగంటి నాగేశ్వరరావులు అన్నారు. గురువారం పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కోసం మహిళా సేవకుల కమిటీని ఎన్నుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఇంటి నుంచి ఒక బిందె ద్వారా నీటిని తీసుకు రావాలని మహిళా భక్తులను కోరారు. అందరు తమ బంధువులను, స్నేహితులను రుద్రాభిషేకానికి ఆహ్వానించి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మహారుద్రాభిషేకం నిర్వహణ కమిటి సభ్యులు ఎల్లవిజయ్, గుండా శ్రీనివాస్, ఏలూరి రాంబాబు, కీతా సుధాకర్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వర్లు, వర్తక సంఘం చైర్మన్ వీరమళ్ల నర్సింహారావు, ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఒరుగంటి నర్సింహారావు, బోనాల నారాయణరావు, మహిళా సేవా కమిటి అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రేణుక, నాగలక్ష్మి, మంత్రిప్రగడ గిరిజాకుమారి, శోభ, రమణ, ఝాన్సీ, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు అమలు చేయాలి




హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మంలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ పట్టణ 3వ వార్డు శాఖ కమిటి ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు, దాడులు పెరిగిపోయాయన్నారు.దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మరిచి మత రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఘోరమైన విషయమన్నారు. దేశాన్ని విభజించి పాలించాలనే బిజెపి కుయుక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన సిపిఎం అగ్ర శ్రేణి నేతలు సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం , బుద్ధదేవ్‌భట్టాచార్య, స్థానికులు కస్తాల మహేష్‌కు మహాసభ సందర్భంగా సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా దుగ్గి అన్నపూర్ణ వ్యవహరించగా సమావేశంలో మూడవ శాఖ నాయకత్వంగా కార్యదర్శి దుగ్గి వేణు, సహాయ కార్యదర్శి మీసాల వీరబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టెపు సైదులు, శీలం శ్రీను, పోసనబోయిన హుసేన్, దుగ్గి నాగమణి, కల్పన, సాయిబాబు, తాటికొండ కిశోర్, ఇందిరాల శ్రీను, సురేఖ, రాము, గురుమూర్తి, గూడెపు వీరబాబు, సీతయ్య, సైదులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు



నేరేడుచర్ల అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
టిఎస్ యుటిఎఫ్ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో మండలం, పట్టణంలో గురువారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదును టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టిఎస్ యుటిఎఫ్ నిరంతరం ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండే టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం రామాపురం, గుడిమెట్లపాలెం బిసి గురుకుల పాఠశాలలో, చింతకుంట్ల, మేడవరం, సోమవరం, దాచారం, పెంచికల్‌దిన్న, దిర్శించర్ల, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఆర్.శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్యబాబు, జిల్లా మాజీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, కె.వరకురాం, ఎన్.నరసింహారావు, కె.వెంకటేశ్వరరావు, వై.కృష్ణయ్య, ఎండి.రషీద్‌ఖాన్, పి.వీరబాబు, వై.జానయ్య, ఎం.యాదగిరి, ఎ.అన్నపూర్ణ, హసరన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించాలి



నేరేడుచర్ల అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
రైతులు తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించి వాటి ఎదుగుదలకు కృషి చేయాలని నేరేడుచర్ల పశు వైద్యశాల ఏడి కందుల సత్యనారాయణ అన్నారు. గురువారం మున్సి పాల్టీ పరిధిలోని నర్సయ్యగూడెం, శాంతినగర్, పాత నేరేడుచర్ల, కమలానగర్‌లోని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేసిన సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాల్టీలో మొత్తం 37 మంది రైతులకు సంబంధించిన 179 పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సబెరా, విజయ్, ఇస్మాయిల్, భాస్కర్, స్వప్న, సంపత్, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి



మేళ్లచెరువు అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
మండలంలోని రామాపురంలో గురువారం జరిగిన సిపిఎం స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా బాధ్యులు పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికపరిశ్రమల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వాలని, కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ నిరుపేద కుటుంబాలకు సక్రమంగా అందాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు, హుసేన్, శ్రీను, మురళి, ప్రకాష్, లక్ష్మయ్య, యల్లేష్‌రావు, జానీపాషాతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

## పేద ముస్లిం మహిళకు జమాతే ఇస్లామి హింద్ ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ పరిధిలో శ్రీనగర్ కాలనీలో గల పేద ముస్లిం మహిళ యూసుబ్‌బీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జమాతే ఇస్లామి హింద్ సభ్యులు ఆమె సమస్యను జిల్లా కమిటి బాధ్యులకు తెలియజేయగా స్పందించి ఆమెకు జీవనోపాధి వృత్తి కోసం ఒక తోపుడు బండిపై చిన్న హోటల్ నడుపుకునేందుకు కావలసిన అన్ని వస్తువులు, తోపుడు బండి, ఇతర సామాన్లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిహింద్ పట్టణ అధ్యక్షుడు మజీద్, పాత్రికేయుడు నవాబ్ జానీ, మౌజన్, మహ్మద్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో చేరిన 8 మంది కొత్త ఉపాధ్యాయులు

మేళ్లచెరువు అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
స్థానిక మండల విద్యాకార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులు మేళ్లచెరువు మండలంలో 8 మంది తమ తమ విధుల్లో చేరారని తెలిపారు. మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీవాణి, రాజశేఖర్, జిల్లా పరిషత్ రామాపురంలో చింతా ఉపేందర్, మేళ్లచెరువు ప్రాథమిక పాఠశాలలో ధరావత్ శృతి, మేళ్లచెరువు ఉర్దూ పాఠశాలలో హర్షియా తరుణ్, వేపలమాదారం ప్రాథమిక పాఠశాలలో అనూష కృష్ణవేణి, కాకతిరిపి రాజేశ్వరి, నల్లబండగూడెం ప్రాథమిక పాఠశాలలో నాగరాజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారని వివరించారు. మండలానికి వచ్చిన 8 మంది ఉపాధ్యాయులు తమ బాధ్యతలు చేపట్టారని వివరించారు. కొత్త ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాగతం పలికారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండేందుకు శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో, తరగతి గదుల్లో పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ సమావేశం లో ప్రధానోపాధ్యాయులు, పలు గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి ఆశయాలను అమలు చేయాలి

- ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ కన్నెకంటి శైలజ, చంద్రకళ, షేక్ అబ్దుల్ రహమాన్, ఆకాశపు పవన్‌కుమార్, బండి రామకృష్ణ, సందీప్, కృష్ణవేణి, అశ్విని, రాంబాబు, కృష్ణతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

తిరుమలగిరి 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, లక్ష్మణ్ ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ హాజరై మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పిఆర్‌టియు అధికారిక అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కేవలం పిఆర్‌టియు ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు. గత పిఆర్‌సిలో 30 శాతం ఫిట్‌మెంట్ మరియు ఉద్యోగ విరమణ వయసు 61 సంవత్సరాలకు పెంచిన రాష్ట్ర అధ్యక్షులు



పింగళి శ్రీపాల్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఉపేంద్ర, అశోక్, గరిడేపల్లి, మఠంపల్లి మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, లింగారావు మరియు పిఆర్‌టియు టిఎస్ సీనియర్ సభ్యులు అసిఫ్ అలీ, నర్సయ్య, మున్వర్ అలీ, యాదగిరి, విజయలక్ష్మి, భానుప్రియ, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి 17 ప్రభాతవార్త



మండలంలోని మామిడాల గ్రామంలో సెర్ప్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా శుభ్రం చేసుకొని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చెప్పారు. ప్రభుత్వం ఈ వానకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 చెల్లిస్తుందని అలాగే సన్నరకం ధాన్యానికి బోనస్‌గా రూ.500 చెల్లిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లాజర్, ఏఓ నాగేశ్వరరావు, ఆర్ఐ మగ్దుం బాబా, సిసిలు విజయలక్ష్మి, ఇద్దయ్య, మహిళ సంఘం అధ్యక్షురాలు గజ్జి మమత, మహిళ సంఘం నాయకురాళ్లు, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులకు సన్మానం

త్రిపురారం,17అక్టోబర్,ప్రభాతవార్త:

విద్యుత్ శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా ప్రస్తుతం మండల విద్యుత్ ఏఈగా పని చేస్తున్న నాగేళ్ల రవీందర్‌రెడ్డితోపాటు పలువురు విద్యుత్ ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. గురువారం మండలంలో 1104 సంఘం డివిజన్ అదనపు కార్యదర్శి ధనావత్ మోతీలాల్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని, తాము పని చేసిన కాలంలో ,ప్రదేశంలో వినియోగదారులకు ఏ మేరకు సేవలందించామనేదే ముఖ్యమని ,వినియోదారుల సేవకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. బదిలీపై వెళ్లిన



లైన్ ఇన్‌స్పెక్టర్ వాషింగ్టన్, లైన్‌మెన్‌లు నరసింహారావు, కోటేశ్వర్‌రావు, ఇస్లావత్ మురళి నాయక్, పరంధాములులను యూనియన్ తరుపున ఘనంగా సన్మానించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

త్రిపురారం,17అక్టోబర్,ప్రభాతవార్త:

రామాయణ సృష్టికర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ ులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాలలోని పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్‌రెడ్డి, ఏపివో శ్యామల, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి



భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, లక్ష్మి, నర్సింహ, సిబ్బంది మచ్చ నవ్య, అశోక్, మంజుల , మణికంఠం, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## రజితకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరి 17 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన నెమురుగొమ్ముల శ్రీధర్‌రావు సతీమణి నెమురుగొమ్ముల రజిత ఇటీవల మృతి చెందారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గురువారం తొండ గ్రామానికి రజిత కుటుంబ సభ్యులను పరామర్శించి రజిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, గొలుసుల మల్లయ్య, నరోత్తంరెడ్డి, దయా యాదవ్, బర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డికి పలువురి పరామర్శ

త్రిపురారం,17అక్టోబర్,ప్రభాతవార్త:



మండల మాజీ ఎంపిపి అనుముల పాండమ్మ గౌరవ సలహాదారు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిని సిఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో ఇటీవల కత్తిపోట్లకు గురైన శ్రీనివాస్‌రెడ్డి చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగైన అనంతరం తన స్వగృహానికి వచ్చిన తదుపరి ఆయనను పలువురు పరామర్శించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ,తదితరులు ఉన్నారు.

## కొత్త పంట రుణాలకు దరఖాస్తు చేసుకోండి

మోత్కూర్ ప్రభాతవార్త:

రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాలు ఇవ్వనున్నామని కొత్తగా పంట రుణాలు కావలసినవారు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ పీలపూడి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం సింగిల్ విండో కార్యాలయంలో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి రూ.50లక్షల నిధులు మంజూరయ్యాయని, ఇందుకోసం కొత్తగా పంట రుణాలు పొందవలసిన రైతులు తమ దరఖాస్తులను సహకార సంఘంలో చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. సహకార సంఘం జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని మరో 50 లక్షల నిధులు కొత్త పంట రుణాల కోసం ఇవ్వాల్సిందిగా కోరినట్లు ఆయన తెలిపారు. సింగిల్ విండో ఆవరణలో కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదాయాల కోసం వ్యాపారస్తులకు వాటిని ఇవ్వడానికి సంఘం ఆహ్వానిస్తుందని, అద్దెకు కావలసినవారు రూ.30వేలు అడ్వాన్స్ చెల్లించి నెలకు రూ.5వేలు చొప్పున రెండు సంవత్సరాల వరకు అద్దెకివ్వబడునని, కావలసినవారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఇంచార్జి ఎంపిడిఓగా మారయ్య

నాగారం 17 ప్రభాతవార్త



నాగారం మండల ఇన్‌చార్జి ఎంపిడిఓగా కె.మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపిడిఓగా పనిచేసిన దారా శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ కె.మారయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పాఠశాల నిర్వాహణపై ఆగ్రహం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బాలికల వసతి గృహాన్ని స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి ఎంఈవో తీపి రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు. హాస్టల్ తీరు



నిర్మాణపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహంలో 100 మంది బాలికలు ఉండవలసి ఉండగా కళాశాల విద్యార్థులు పదిమంది ఉండవలసి ఉండగా కేవలం 15 మంది ఉండటం సిబ్బంది వార్డెన్ లేకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. ఉన్నవారికి కూడా సరైన భోజన వసతి కల్పించకపోవడంపై వృధాగా మంచినీరు ట్యాంకులు ద్వారా పోవడంపై ఇదేమిటని ప్రశ్నించారు. స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ.. హాస్టల్ నిర్మాణపై వార్డెన్ లేకపోవడం సిబ్బంది లేకపోవడంపై ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆయన తెలిపారు.

## తెలంగాణ దళిత సంఘాల జెఏసీ అధ్యక్షుడిగా ఉపేందర్

నాగారం 17 ప్రభాతవార్త

తెలంగాణ దళిత సంఘాల జెఏసీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా చిప్పలపల్లి ఉపేందర్ ఎన్నికైనట్లు తెలంగాణ దళిత సంఘాల జెఏసీ రాష్ట్ర చైర్మన్ ఈదుల పరుశరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామకపత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. దళిత సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట చిప్పలపల్లి నర్సయ్య, చిప్పలపల్లి శివ తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



రాజపేట గ్రామంలో మెరుగు శ్రీను మృతి చెందగా గురువారం ఆ కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ తరుపున ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, సంగం మధు, దాచేపల్లి శ్రీను, సంగం వేణు, కోయ మధు, భూక్యా గణేష్, పెంట రమేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి బియ్యం అందజేత

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



మృతుని కుటుంబానికి పద్మశాలి 3వ వాడ నుండి పద్మశాలి కులస్తులు 25 కిలోల బియ్యం గురువారం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పెంట రమేష్, బల్ల భద్రి నారాయణ, బల్ల కృష్ణ, సన్నపురి నర్సింహులు, బోల్లు నర్సింహులు, కుడికాల నరేందర్, గురుదాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు కేదారి గౌడ్ ఆర్థిక సాయం

రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

రాజపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు ఆనందం కుమారుడు శ్రీను మరణించగా గురువారం కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ నిర్వాహకులు కేదారి గౌడ్ ఐదు వేల రూపాయలను అంత్యక్రియల ఖర్చుకు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఉప్పల రమేష్, హరిబాబు, మెకానిక్ నరేందర్, శ్రీశైలం, శ్రీను, డప్పు రాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నమిల కేదారిని పలువురు అభినందించారు.

## ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

కట్టంగూర్,అక్టోబర్ 17 ప్రభాతవార్త



ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నిరి ్మంచనున్న ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, మాజీ ఎంపిటిసి ఎడ్ల పెద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి

**కట్టంగూర్,అక్టోబర్ 17 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని అయిటిపాముల, కురుమర్తి,చెర్వుఅన్నారంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుంది అని తెలియజేశారు. సన్నధాన్యం కొనుగోలు కేంద్రం కట్టంగూరు మండలంలో కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని,సన్న ధాన్యం పండించిన రైతులందరూ ఈ కేంద్రంలో దాన్ని ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ పొందాలని ఎమ్మెల్యే వీరేశం రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలని ఆయా కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వై. శేఖర్‌రెడ్డి, ఎంఎస్‌ఓ



కోటేశ్వరరావు, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, మండల తహశీల్లార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, డిపిఎం మోహన్‌రెడ్డి, ఎపిఓ రాంమోహన్, ఎపిఎం కస్పరాజు సైదులు, సిసిలు కాడింగు శంకర్, వెంకన్న,మాజీ సర్పంచి బూరుగు శ్రీను, మాజీ ఎంపిటిసిలు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, దార బిక్షం, నాయకులు పెద్ది యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికి పోషకాహారం అందించాలి





జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో పిల్లలందరికి నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో రాష్ట్రీయ బాల స్వస్త్యా కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌బిఎస్‌కె అనేది పిల్లల జీవన నాణ్యతను మెరుగుపర్చి సమగ్ర సంరక్షణ అందించే కార్యక్రమని, దీని ద్వారా పుట్టుకతో వచ్చేలోపాలు, వ్యాధులు వైకల్యంతో అభివృద్ధి ఆలస్యం లోపాలు అనే 4 డిలను అలాగే గుండె, చర్మం, డెంటల్ లాంటి 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను పుట్టిన నుండి 18 సంవత్సరాల పిల్లలకు ముందస్తుగా గుర్తించి ఉచితంగా చికిత్స, శస్త్ర చికిత్సలతో సహా స్క్రీనింగ్ ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఆర్‌బిఎస్‌కె బృందాలు 9 ఏర్పాటు చేశామని ప్రతి బృందంలో ఇద్దరు మెడికల్ అధికారులు, ఫార్మాసిస్ట్ ఎయన్‌యంలు ఉంటారని తెలిపారు. ఆర్‌బిఎస్‌కె ద్వారా ఆరోగ్య సమస్యలతో గుర్తించబడిన పిల్లలకు జిల్లా హాస్పటల్ నందు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పుట్టుకతో వచ్చే సమస్యలు, చెవి, గుండె సమస్యలకి సంబంధించిన పిల్లలకు కావాల్సిన చికిత్సల కొరకు నిమ్స్ హాస్పిటల్‌కి గాని, యన్‌జిఓ సేవలు ద్వారా గాని చికిత్సలు అందజేయటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో సంవత్సరానికి రెండు సార్లు 0-6 సంవత్సరాల పిల్లలకి స్క్రీనింగ్ టెస్ట్‌లు చేస్తామని వారిలో సమస్యలు గుర్తిస్తే వెంటనే పోషకాహారం అందించుటకు శిశు సంక్షేమ అధికారులకు తెలియపర్చాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో, రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్‌లు చేసి సంబంధిత మెడిసిన్స్, చికితనసలను అందించవచ్చు అని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, శిశు సంక్షేమ అధికారులు పంచాయతీ అధికారులు సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించి ప్రజలను ఆరోగ్యం సమస్యల నుండి సంరక్షించాలని సూచించారు. ఆర్‌బిఎస్‌కె ద్వారా ఆరోగ్య పరీక్షలు చేసే పాఠశాలల షెడ్యూల్‌ని వారం ముందుగానే విద్యాశాఖ వారికి తెలపాలని సూచించారు. అలాగే కావాల్సిన మందులను ముందుగానే ప్రణాళికలు తయారుచేసుకొని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

జిల్లాలో సివియర్ అక్యూట్‌మాల్ న్యూట్రిషిన్ (సామ్) తక్కువ బరువు ఉన్న కలిగిగి ఉన్నవారు, మోడరేట్ ఆక్యూట్ మాల్ న్యూటీషిన్ మధ్యస్థ బరువుతో మధ్య బరువుతో పోషకాహార లోపం ఉన్నవారు (మామ్)లతో బాధపడుతున్న వారికి అధిక పోషకాహారం అందించి జిల్లాలో లేకుండా చూసేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించా లని సూచించారు. యస్‌ఎయం, యంఎయం కి సంబంధించిన వివరాలు వైద్య ఆరోగ్యం శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఒకేలాగా ఉండేలా చూసుకోవాలని అలాగే ఎస్‌ఎయం తగ్గించుటలో ప్రతి వారం పురోగతి ఉండాలని తెలిపారు. న్యూట్రీషన్ రెహబిలిటేషన్ సెంటర్ (యన్‌ఆర్‌సి)లో అన్ని సౌకర్యాలు కల్పించాలని డియం హెచ్‌కి కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి నాణ్యమైన పోషకాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో పోషన్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అంగన్వాడీ సిబ్బందికి అభినందనలు తెలిపారు. జిల్లాలో పర్యవేక్షణ బృందాలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు హాజరు వివరాలు, స్టాక్ వివరాలు పరిశీలిస్తారని ఏమైన అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుకోవటం జరుగుతుందని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డియంహెచ్‌ఓ కోటాచలం, డిడబ్ల్యూఓ నరసింహారావు ఆర్‌బిఎస్‌కె ప్రాజెక్టు అధికారి డాక్టర్ కోటి రత్నం మెడికల్ అధికారులు, సిడిపిఓలు సూపర్‌వైజర్లు, ఫార్మాసిస్ట్‌లు ఎయన్‌యంలు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో బీజేపీ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ హాజరై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా పెద్ద ఎత్తున యువకులను పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఏడు ముళ్ళ ఆంజనేయులు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, నాయకులు పాముల రామచంద్రం, చిలుకూరి రమేష్, పాముల ప్రవీణ్, మోత్కూపల్లి బిక్షపతి, సిద్ధంకి మురళి, పిడుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలి

-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జెండగే

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జెండగే ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, స్టాక్ నిల్వను రికార్డులను జాతీయ కార్యక్రమాలను ప్రజలకు అందజేయాలని ఆదేశించారు.



# మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీని ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలోని సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఐదు మంచినీళ్ల ట్యాంకులకు 30 కోట్లతో నిర్మాణం అవుతాయని చెప్పారు. నందాపురం నుండి అనంతారం లింక్ రోడ్డు, మాలిపురం వెళ్లే రోడ్లను డబల్ రోడ్లుగా మార్చడానికి ప్రతిపాదించుతున్నామని చెప్పారు. సర్వీస్ రోడ్ల వెంట మరుగుదొడ్లు మూత్రశాల ఏర్పాటు చేస్తానని చెప్పారు. మున్సిపాలిటీకి ఇప్పటికే 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించానని అందులో ఆరు కోట్ల రూపాయలకు టెండర్లు అయ్యాయని పనులు జరుగుతున్నాయని చెప్పారు. తిరుమలగిరి పెద్ద చెరువు దగ్గర బతుకమ్మ ఘాటును సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని చెప్పారు. 30 కోట్లతో అమృత స్కీం కింద 5 మంచి నీళ్ల ట్యాంకులు నిర్మాణం అవుతాయని చెప్పారు. తిరుమలగిరిలో 30 పడకల ఆసుపత్రి చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీసుకొచ్చానని అందులో విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని చెప్పారు. తొండ గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన చేశామని త్వరలో టెండర్లు కూడా అవుతాయని చెప్పారు. మున్సిపాలిటీని అందరి సహకారంతో తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, పట్టణశాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సంకరి జనార్ధన్, వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, తిరుమని యాదగిరి, సుధాకర్, నాయిని కృష్ణయ్య పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు

### సియంకప్ 2024 టార్చ్‌ని వెలిగించి ర్యాలీని

### ప్రారంభించిన కలెక్టర్ ఎస్పీ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సియం కప్ 2024 టార్చ్‌ని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఒలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేత కొరకు నినాదంతో క్రీడా కారులతో సియం కప్ 2024 టార్చ్‌ని రాష్ట్రమంతా పర్యటన చేస్తున్నారని తెలిపారు. సిఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజీ నుండి సంతోష్ బాబు చైరస్తా మీదుగా కొత్తబస్టాండ్ వరకు తీశారు. ఈ కార్యక్రమంలో రేజిలింగ్ కోచ్ నందకిషోర్, నోడల్ అధికారి మధు, స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ అధికారి ఒ ఆర్‌కె బోస్, చీఫ్ అట్లేటిక్ కోచ్ యండి గౌస్, డివై ఎస్ఓ రామచంద్రరావు, అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, క్రీడా కారులు, పిఈటీలు, ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భీమా చెక్కు అందజేసిన ఎస్పీ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



సూర్యాపేట జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు అకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును గురువారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడు పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు.

**హోం గార్డు కుటుంబాలకు ఆర్థిక చేయూత :**

జిల్లా హోంగారు విభాగంలో పనిచేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్‌లు ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు హోంగార్డు కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఆర్థిక చేయూతగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నగదు చెక్కులు అందించారు. మరణించిన హోంగార్డ్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా గురువారం హోంగార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగినది. సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఎఆర్ డియస్‌పి నరసింహచారి, ఎఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఐ నరసింహ, ఆర్‌యస్ఐ అశోక్ పాల్గొన్నారు.

# రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

*నాగారం 17 ప్రభాతవార్త*

రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నలకు 500 రూపాయల బోనస్ ప్రకటించిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని అన్నారు. జనవరి ఒకటో తారీఖు నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి ఆవుల సురేష్, డిపిఎం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, డిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మెన్ బీరవోలు సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య, కడియం పరమేశ్వర్, పానుగంటి నరసింహారెడ్డి, ఐఎన్‌టిపిసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, బండగోర్ల జనార్ధన్, బోయిని లింగమల్లు, పాశం యాదవరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ మారయ్య, డిప్యూటి తహసీల్దార్ షాహిని బేగం, ఏవో కృష్ణకాంత్, ఏపిఎం శోభరాణి, సిసి రామయ్య, వివోఏ రేణుక, నిర్వాహకులు బొజ్జ వెంకటమ్మ, నర్సింగ భాగ్యమ్మ, గుండు రమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ వద్ద కృష్ణమ్మ సవ్వడి

*నాగార్జునసాగర్ 17 ప్రభాతవార్త*



కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో బుధవారం నాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీర్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో 77 వేల 29 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది. వచ్చిన నీటిని వచ్చినట్లుగా అంతే మొత్తంలో 77 వేల 29 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 32 వేల 4 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

### వార్త కథనానికి స్పందన

# గ్రంథాలయ భవనం పరిశీలన



*మోతె,17అక్టోబర్,ప్రభాతవార్త:*

గత నెల 30న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన " గ్రంథాలయ నూతన భవనానికి మోక్షమెప్పుడో " కథనానికి స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళతామని, అదేవిదంగా గ్రామ పంచాయతీలో నిర్వహించడంతో పాఠకులకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసకోవాలని గ్రామస్తుల కోరిక మేరకు అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్యాంసుందర్‌రెడ్డి, కుంట లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి చిత్రపటానికి ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ డియస్‌పి నరసింహ, అధికారులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నందు డిసిఆర్‌బి డియస్‌పి మట్టయ్య, ఎఓ మంజు భార్గవి, ఆర్‌ఐలు నారాయణ రాజు, నరసింహ, సెక్షన్ సూపరింటెండెంట్‌లు, డిపిఓ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.